

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 87 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 18, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# అర్హులందరికీ రేషన్ కార్డులు

**రాష్ట్రమంతటా కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు**



హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

ప్రజా పాలన అర్జీలు,కుల గణనతో పాటు గ్రామ సభల్లో వచ్చిన దరఖాస్తులు,మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులన్నింటినీ పరిశీలించే ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు.అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాల్సిందేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినప్పటికీ,మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డులకు ఎందుకు రద్దీ ఉంటుందని సీఎం ఆరా తీశారు.దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తున్నాయని,అందుకే రద్దీ ఉంటుందని అధికారులు వివరణ ఇచ్చారు.వెంటనే కార్డులు జారీ చేస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, ఆలస్యం చేయకుండా వెంటనే కొత్త కార్డులు జారీ చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.ఇప్పటికే కార్డుల కోసం దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పలు జిల్లాల్లో ఎన్నికల కోడ్ అమల్లో ఉందని,ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో ముందుగా కార్డులను జారీ చేయాలని చెప్పారు. కోడ్? ముగిసిన తర్వాత అన్ని జిల్లాల్లో కొత్త కార్డులు ఇవ్వాలని సూచించారు.కొత్త కార్డులకు సంబంధించి పౌర సరఫరాల విభాగం తయారు చేసిన పలు డిజైన్లను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా పరిశీలించారు.



- జ్ఞానం పనితనంలో వినియోగించాలి
- సర్వనాశనదారులను సంకనేత్తుకుంటున్నారు
- ప్రతి "ఓడు" సీఎంను తిడితే హీరో అయిపోతాం అనుకుంటున్నాడు
- ఒళ్ళు వంచి కష్టపడ్డోలకు తెలుస్తుంది శ్రమ విలువ
- గతంలో గడిచిన కాలమంతా గాలి మాటలతో గాబర పడ్డాం
- ఆడ బాగాలేని గ్రూపులన్నీ అజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారు
- మోసేటోళ్లకు తెలుస్తుంది కావాలి బరువు
- సోషల్ మీడియాలో బూతులు తిట్టటోలను బట్టలు ఊడదీసి కొట్టాలి
- సెటిల్మెంట్లు అంటే తెగబడి చస్తున్న అధికారులు
- కలెక్టర్లు కదులరు ప్రజలకు న్యాయం జరగదు
- డాక్టర్ బరిగెల శివ

# జ్ఞానవంతుల.. గాలి మాటలు!






హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

సోషల్ మీడియాలో కొంతమంది జ్ఞానవంతమైన అజ్ఞానులు సమాజం సిగ్గుపడేలా ప్రవర్తిస్తున్నారని డాక్టర్ బరిగెల శివ తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేశారు. జ్ఞానవంతులు సమాజాన్ని మేల్కొల్పాలు గాని సమాజంలో జరుగుతున్న రుగ్మతులను రెచ్చగొట్టబడే విధంగా ప్రవర్తిస్తుండడం చండాలంగా ఉందన్నారు. జ్ఞానవంతులు ఎవరి గోల వారిదేనంటూ తెలంగాణను నాశన కూపంలోనికి నెట్టేసిన వాళ్లను పట్టించుకోకుండా అదుపుతప్పి మాట్లాడుతుండడం అంధకారం లాంటిదన్నారు. అప్పటి అణిచివేత ఆదర్శమైతే నేటి ఆదర్శాన్ని అణిచివేత అంటుండడం విచారంగా ఉందన్నారు.చట్టం పరిధిలో అందరూ

- మిగతా 3లో..

# దైవభక్తికి కులం అడ్డం..

**పోచమ్మ దేవాలయంలో కులాధిపత్యం.**
**నిమ్న కులాల పూజలను అడ్డుకున్న ఆధిపత్య కులాలు.**
**తక్కువ కులస్తులు మొదట్లో రావొద్దు.**
**జాఫర్గడ్ మండలంలో వింత భక్తి.**
**కులాధిపత్యం దైవభక్తా..**



జనగాం జిల్లా(జై భీమ్ న్యూస్)

దేవుని భక్తిని చాటుకోవడానికి కులాలను అడ్డం పెట్టడం ఎంతటి మూర్ఖత్వమో జనగాం జిల్లాలో జఫర్గడ్ మండలం హిమ్మత్ నగర్ గ్రామంలో జరిగిన పోచమ్మ బోనాల పండుగలో గ్రామస్తుల మధ్య కులాధిపత్యం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. మొదటగా అగ్రవర్ణాల కులస్తులు బహుజన కులస్తులు బోనాలను చేసుకొని పోచమ్మ దేవాలయంలో మొక్కులు చెల్లించుకున్నాక. మిగతా ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మాదిగ కులస్తులు బోనాలను తీసుకురావాలని హుకుం జారీ చేయడం పట్ల భక్తులు తీవ్రంగా మండిపడుతున్నారు. దైవభక్తిలో కులాధిపత్యం దేవునిపై రుద్దడం ఎంతటి చిల్లర రాజకీయమో గ్రామస్తులు ప్రజలు ఆలోచించుకోవాలి. ప్రజల మధ్య చిచ్చురేపడం కోసమే పోచమ్మ దేవాలయం బోనాల వేడుకల్లో కులాలను రెచ్చగొట్టడం జరిగినట్లు ఎస్సీ కులస్తులు భావిస్తున్నారు. దైవభక్తిని చాటుకోవాలని అత్యంత విశ్వాసంతో భక్తులు బోనాలను సిద్ధపరుచుకొనగా వారిని అడ్డుకొని ఆటంకపరచి మొదటి స్థానంలో రావద్దంటూ అసహ్యంగా మాట్లాడడం అహంకార పూరిత వైఖరికి నిదర్శనం.ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన మహిళలు బోనాలను తీసుకురాకుండా అడ్డుకోవడంలో ఎంతటి దుర్మార్గం దాగి ఉందో ఏలాంటి రోజులలో మనం జీవిస్తున్నామో అర్థం చేసుకోవలసిన వారమై ఉంటున్నాం. కులాలు వేరైనా మతాలు వేరైనా దైవభక్తి అనేది సమానమైనప్పటికీ కులాల వ్యత్యాసాన్ని దైవభక్తికి అంటి పెట్టి ఎస్సీ మాదిగ కులస్తులను మహిళలను అవమానపరచడం తీవ్రంగా పరిగణించాల్సింది. మహిళలను అవమానపరిచిన వారిని కఠినంగా శిక్షించాలి. ఇంకెప్పుడు దైవ పండుగలో ఇలాంటి దుస్సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంలో అధికారులు నాయకులు కఠినంగా వ్యవహరించాలి. ప్రజాస్వామ్యంలో దైవభక్తి అనేది అందరికీ సమానమైనప్పుడు తక్కువ కులస్తులను అందరితో కలిసి బోనాల పండుగను చేసుకోకుండా అడ్డుకున్నటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలతో పాటు తక్కువ కులస్తులను అవమానపరిచారని కుల వివక్షత నేరం కింద ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి.

# ప్రారంభమైన పెద్దగట్టు జాతర

**ఎటుచూసినా జనసంద్రం...**
**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు**
**ఈనెల 20 వరకు ట్రాఫిక్ మళ్లింపు : డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి**

5



## ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం

**దండలు మార్చుకున్నకెసిఆర్ దంపతులు**

వివరాలు 3లో

# ఎస్సీ వర్గీకరణ వల్ల ఏ కులానికి అన్యాయం జరగదు





## ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర రాజనర్సింహ

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

ఎస్సీ వర్గీకరణ అమలు ద్వారా మాదిగ,మాదిగ అనుబంధ కులాలలో విద్యా,ఉద్యోగ రంగాల్లో అవకాశాలు పెరుగుతాయి. ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అమలుకు రాష్ట్రం లో శ్రీకారం చుట్టిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి గారికి దక్కుతుంది. సీఎం రేవంత్ రెడ్డి గారికి మాదిగ సమాజం తరుపున కృతజ్ఞతలు తెలిపిన మంత్రి దామోదర్ రాజనర్సింహ. ఎస్సీ వర్గీకరణ పై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు క్షేత్రస్థాయి రిజర్వేషన్ల ప్రక్రియను ప్రజలకు వివరించాలి. ఎస్సీ వర్గీకరణ వల్ల ఏ కులానికి అన్యాయం జరగదు. అణగారిన కులాల్లో అసమానతలు రూపుమాపడానికే ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరిస్తున్నాం. దేశంలోనే ఎస్సీ వర్గీకరణను అమలుకు శ్రీకారం చుట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణ నిలవనుందన్నారు. ఎస్సీ వర్గీకరణ పై మాదిగ సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు,మాదిగ,మాదిగ అనుబంధ కులాల సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి. ఎస్సీ వర్గీకరణ పై మాదిగ, మాదిగ అనుబంధ కులాల శాసనసభ్యులు, సంఘాల ముఖ్య నాయకులతో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హైదరాబాదు - బేగం పేట లోని టూరిజం ప్లాజా హోటల్లో నిర్వహించిన సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల కోసం జరిగిన పోరాటంలో అమరులైన మాదిగ సోదరుల కుటుంబ సభ్యులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎస్సీ క్లాసిఫికేషన్ పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసి రిజర్వేషన్ ప్రక్రియపై వివరించారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు వేముల వీరేశం,తోట లక్ష్మీ కాంతారావు,డా.కవ్వంపల్లి సత్య నారాయణ,మాజీ మంత్రులు మోత్కుపల్లి నరసింహులు, చంద్రశేఖర్,మాజీ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య, ప్రొఫెసర్ మల్లేశం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంజగల విజయ్ కుమార్,మాదిగ మాదిగ ఉపకులాల ఐక్యవేదిక చైర్మన్ మేడి పాపయ్య,ప్రజా సంఘాల జేఏసీ నేత గజ్జలకాంతం,ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, కృపాకర్ మాదిగ,మేరీ మాదిగ, తెలంగాణ స్టూడెంట్ పొలిటికల్ జేఏసీ చైర్మన్ చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు గోపి, బుల్లెట్ రాజు తదితర ముఖ్య నాయకులతో పాటు 33 జిల్లాల మాదిగ, మాదిగ అనుబంధ కులాల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## సంపాదకీయం

# దళిత బాంధవుడు భాగ్యరెడ్డి వర్మ

అంటరాని తనంపై ఆయన అలు పెరుగని పోరాటం చేశాడు. బాబా సాహెబ్ అంబేద్కర్ తో కలసి ఉద్యమాల్లో పాల్గొన్నాడు. జాతిపిత మహాత్మునిచే గౌరవింప బడినాడు. తాను నమ్మిన సత్యాలను అందరికీ తెలిపి సమాజంలో చ్కైతన్యం తేవడానికి నిస్వార్థసేవ చేశాడు. దళిత స్త్రీల స్థాయిని దిగజార్చి, దేవాలయాల్లో దేవతలకు అంకితమైన అవివాహిత మహిళలు దేవదాసీలుగా, జోగినులుగా, పార్వతు లుగా, జీవితాలను అంకితం చేసే జోగినీ వ్యవస్థ రద్దు, బాల్య వివాహాల వ్యతిరేకత, దళితులలో విద్యా వ్యాప్తి, అసమానత లేని సమాజం కోసం అవిశ్రాంత కృషి చేశాడు. మేము పంచములం కాదు.. ఈ దేశ మూల వాసులం.. ఆది హిందు వులం..' అని గర్వంగా చాటాడు. అంటరాని వారుగా దూరంగా ఉంచ బడిన వారిని "ఆది హిందువులు"గా భారత దేశంలో తొట్టతొలుత నివసించిన సంతతిగా ఆయన నొక్కి చెప్పాడు. నిజాం పాలిత హైదరాబాద్ రాజ్యంలో దళితో ద్యమానికి బాటలు వేసిన ఆ మహానేతనే భాగ్యరెడ్డి వర్మ. హరిజన పదం తెలంగా ణ ప్రాంతంలో వ్యాప్తిలో లేని కాలంలో ఆది హిందువు లుగా, ఆది ఆంధ్రులుగా, ఆది భారతీయులుగా నిమ్నవర్గ ప్రజలు తమను తాము ప్రకటించు కోవాలని కాశీనాథుని నాగేశ్వర రావు పంతులు, మాడపాటి హనుమంతరావుల సహకారంతో భాగ్యరెడ్డి వర్మ ప్రచారం చేశాడు. భాగ్యరెడ్డి వర్మ సేవలు హైదరాబాద్ సంస్థానానికే పరిమితం కాక, తెలుగు నేలపై పలు ప్రాంతాలకూ విస్తరించాడు. లక్నో, అలహాబాద్, కలకత్తా తదితర ప్రాంతాల్లో జరిగిన దళిత చైతన్య మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. దళిత వైతాళికుడుగా ప్రసిద్ధి చెందిన భాగ్యరెడ్డి వర్మ (మే 22, 1888 – ఫిబ్రవరి 18, 1939) సంఘ సంస్క ర్త, ఆది ఆంధ్ర సభ స్థాపకుడు. హైదరాబాదు సంస్థా నంలో 26 దళిత బాలికల పాఠశాలలను స్థాపించి, వారి అభ్యున్నతికి గట్టి పునాదులు వేశాడు. జగన్మిత్ర మండలి, మన్య సంఘం, సంఘ సంస్కార నాటక మండలి, అహింసా సమాజంలను స్థాపించి హైదరా బాదు ప్రాంతంలో సంఘ సంస్కర ణలకై కృషి చేశాడు. మాదరి వెంకయ్య, రంగమాంబ దంపతులకు 1888 సంవత్సరం, మే 22వ తేదీన జన్మించిన భాగ య్యకు,1888 నవంబరులో వారి కుటుంబ గురువు భాగయ్యకు బదులు భాగ్యరెడ్డి అని నామ కరణం చేశాడు. ఆయన కుల శైవమత గురువు బోధనలు చేసేవారు. ఆర్యులు హిందూ దేశానికి వలస రాకముందు, అస్పృశ్యులుగా సమాజంచే ముద్ర వేయబడిన ఆది హిందువులే పాలకులని గురువు వాదం. "రెడ్డి" అన్నది పాలకుడనే అర్థం గల "రేడు" అనే పదం నుంచి ఉద్భవించిందని, అందుచేతనే మాదిరి వెంకయ్యగారి భాగ్యయ్యకు రెడ్డిని జత చేశానని ఆయన చెప్పారు. ఆ తర్వాత 1913లో మాదిరి భాగ్యరెడ్డి హిందూ సమాజానికి చేసిన అపూర్వ సేవలకు గుర్తింపుగా ఆర్య సమాజ్ "వర్మ" అనే బిరుదు ప్రదానం చేశారు. ఆనాటి నుండి బాగయ్య భాగ్యరెడ్డిగా మారి, మాదిరి భాగ్యరెడ్డి వర్మగా, ఎం.వి. భాగ్యరెడ్డి వర్మగా ప్రసిద్ధికెక్కాడు. 1913లో 'ఆర్య సమాజ్' ఆయన సమాజానికి చేసిన సేవలకు గుర్తింపుగా 'వర్మ' అన్న బిరుదును ప్రధానం చేశారు. దాంతో ఆయన భాగ్యరెడ్డి వర్మగా గుర్తింపు పొందాడు. భాగ్యరెడ్డి 1906లో షెడ్యూల్డు కులాల బాల బాలికల విద్య కోసం హైదరాబాదు లోని ఈసామియా బజారులో జగన్మిత్ర మండలిని స్థాపించాడు. హరిజనులలో విద్యావశ్యకతను గుర్తించి 1910లో జగన్మిత్ర మండలి ఆధ్వర్యంలో మొదటి ప్రాథమిక పాఠశాలను ప్రారంభించాడు. భాగ్యరెడ్డి వర్మ అంటరాని కులాల ఉద్ధరణకై 1911లో మన్య సంఘాన్ని ఏర్పాటు చేసి, జగన్మిత్ర మండలి కార్యకలాపాలు మన్య సంఘం ద్వారా కొన సాగించాడు. మన్య సంఘం అంటరాని కులాల ప్రజల్లో చైతన్యం తీసుకు రావటానికి ప్రయత్నించింది. కొంతమంది ఉన్నత కులాల హిందువులు కూడా ఈ భజన మండళ్లను ప్రోత్సహించారు. మన్య సంఘం ఆధ్వర్యంలో ఈ భజన మండళ్లు రీడింగ్ రూములు ఏర్పరచి అందులో ఆంధ్రప్రత్రిక, దీనబంధు మొదలైన పత్రికలను అందుబాటులో ఉంచాయి. ప్రదానంగా దళిత మహిళను, ఆ తర్వాత వెనకబడిన తరగతులకు చెందిన యువతులను ప్రత్యేకంగా దేవునికి అంకితమిచ్చే కార్యక్రమాలు న్కెజాం రాజ్యం లోని తెలంగాణ, మరట్వాడా, కన్నడ ప్రాంతాల్లో పురోహితులనబడే జంగాలు నిర్వహించేవారు. ఈ దురాచారాన్ని రూపుమాపడానికి భాగ్యరెడ్డి వర్మ దూరదృష్టితో కార్యాచరణ చేపట్టాడు. ఆయన కృషివల్ల నిజాం దేవదాసి వ్యవస్థను నిర్మూలించాడు. 1917లో బెజవాడలో జరిగిన తొలి పంచమ మహా సభకు భాగ్యరెడ్డి వర్మ అధ్యక్షత వహించాడు. ఈ మహాసభలో ఆయన ప్రసంగానికి ప్రభావితుల్కెన నిర్వాహకులు "ఆంధ్రదేశ తొలి ఆది ఆంధ్ర మహాసభ"గా పేరు మార్చారు. తర్వాత 1919లో బందరులో, 1921లో ఏలూరు, భీమవరం, 1925లో అనంతపూర్, 1933లో నాగపూర్, 1938లో కాకినాడ తదితర చోట్ల జరిగిన ఆది ఆంధ్ర మహాసభలకు అధ్యక్షత వహించాడు. 1917లో విజయవాడలో ఆంధ్ర పంచమ మహాజన సభలో, భాగ్యరెడ్డి వర్మ, ఏ హిందూ పురాణేతిహాసాల్లోనూ పంచము లనే పదం లేదని, ఈ ప్రాంతానికి మొట్ట మొదటి నుండి స్థానికులైన ప్రజలు పంచములే కాబట్టి, ఆది ఆంధ్రులనే వ్యవహారం సరైనదని తీర్మానించాడు. 1917 నుండి 1938 వరకు ఆది ఆంధ్ర మహా సభలు దాదాపు ప్రతి ఏటా జరిగాయి. అంటరాని వారిని ఆది హిందువులుగా పిలవాలని డిమాండు చేశారు. ఈ ఆది ఆంధ్ర మహాజన సభల ప్రభావంతో 1931 జనాభా లెక్కలలో మాల, మాదిగ, ధేర్, చమర్ లాంటి వారికి నిజాం ప్రభుత్వం ఆది హిందువులుగా పేర్కొన్నది. 1933 కల్లా ఆది – హిందూ సోషల్ సర్వీసు లీగు ఆధ్వర్యంలో 26 పాఠశాలలు ప్రారంభ మయ్యాయి. వీటిలో దాదాపు 2600 మంది విద్యార్థులకు చదువు చెప్పేవారు. భాగ్యరెడ్డి వర్మకు హిందూమతంపై విశ్వాసం లేక మొదట్లో అర్య సమాజం, బ్రహ్మసమాజం బోధనలను పాటించేవాడు. తర్వాత బౌద్ధం పట్ల ఆకర్షితు డయ్యాడు. గౌతమ బుద్ధుడు ప్రవచించిన సమానత్వం, సౌభ్రాతృత్వం, స్వేచ్ఛ మొదలైన అంశాల పట్ల ఆకర్షితుడయ్యాడు. 1913 నుండి ప్రతి వైశాఖ పూర్ణిమ రోజున బుద్ధ జయంతిని జరుపు కొనే వాడు. తన ఏకైక కుమారునికి గౌతమ్ అని పేరు పెట్టుకున్నాడు. 1917 డిసెంబర్ 15వ తేదీన కలకత్తాలో మహాత్మా గాంధీ పాల్గొన్న "అఖిల భారత హిందూ సంస్కరణ మహాసభ"లో భాగ్యరెడ్డి వర్మ కూడా పాల్గొని, అనర్గళంగా, అర్థవంతంగా, ఆలోచనాత్మకంగా చేసిన ప్రసంగం గాంధీజీని సైతం ఆకర్షించింది. మరునాట కలకత్తాలో మహాత్మా గాంధీ అధ్యక్షతన మరో సమావేశంలో పాల్గొనడానికి భాగ్య రెడ్డిని ఆహ్వానించి, వేదిక మీదకు తీసుకు రావడానికి తన ప్రైవేట్ కార్యదర్శిని పంపి, భాగ్యరెడ్డిని, గాంధీజీ తన ప్రక్కన కూర్చో బెట్టు కోవడాన్ని బట్టి ఆయన పట్ల గాంధీకి ఎంత గౌరవమో స్పష్ట మౌతున్నది. భాగ్యరెడ్డి వర్మ దళితుల నుద్దేశించి...'దళితులే ఈ దేశపు మూల వాసులు. అవిద్య, అజ్ఞానం వల్ల మాత్రమే దళితులు వెనకబడి ఉన్నారు" అని ఆయన బోధించే వారట. దక్కన్‌లో భాగ్యరెడ్డి వర్మ నిర్మించిన ఆదిజన ఉద్యమం దేశవ్యాపితంగా నడిచిన ఆదిజన మూలవాసీ ఉద్యమానికి అనుసంధాన కర్తగా పనిచేసింది. భాగ్యరెడ్డి వర్మ స్థాపించిన భాగ్య నగర్ అనే పత్రికలో సాహిత్యంలో తొలిసారిగా తాను రాసిన నవల వెట్టి మాదిగ సాహిత్యాన్ని తానే తొలిసారి ప్రచురించాడు. అస్పృశ్యతా నివారణకు భాగ్యరెడ్డి వర్మ చేసిన కృషికి, గుర్తింపుగా హైదరాబాద్‌లోని ఇసామియా బజార్ ప్రధాన రోడ్‌కు 'భాగ్యరెడ్డి వర్మ మార్గ్' అని నగర పాలక సంస్థ దేశ స్వాతంత్ర్యాని కంటే ముందే నామకరణం చేయడం విశేషం. భాగ్య రెడ్డి వర్మ 1939 ఫిబ్రవరి 18న క్షయ వ్యాధితో హైదరా బాదులో మరణించాడు.

# మతఛాందసానికి బలైన సహజ మేధావి


అభూత కల్పనలకు అలవాటుపడ్డ జనం వాస్తవాల్ని వాస్తవాలుగా స్వీకరించరు. సహజత్వాన్ని సహజత్వంగా అంగీకరించరు. అందులో కూడా వారికేవో అనుమానాలు, భయాలు తలెత్తుతూ ఉంటాయి. మంత్రాలేస్తారనో, చేతబడి చేస్తారనో కొందరిని కొట్టి చంపడం అప్పుడప్పుడు చూస్తుంటాం. మంత్రాలకు చింతకాయలు రాలవని తెలిసి కూడా మంత్ర కళలున్నాయంటే జనం భయపడుతున్నారు. ఈ పరిస్థితి మారాలి. ఇది ఇప్పటి పరిస్థితే కాదు, వందల యేళ్ల నుండి ఈ ధోరణి సమాజంలో ఉంది. ఉదాహరణకు ఖగోళ సిద్ధాంత కర్త, గణిత శాస్త్రజ్ఞుడు అయిన గియార్డనో బ్రూనో (1548 1600) విషయం చూద్దాం. ఆయన బుద్ధికుశలతని, మేధాశక్తిని మతఛాందసవాదులు భరించలేకపోయారు. ఆయనలో సైతాను ప్రవేశించిందని రక్తం చిమ్మకుండా సజీవంగా నిప్పంటించి కాల్చారు. బ్రూనో తండ్రి జియోవన్ని బ్రూనో ఒక సైనికుడు. ఆయన తన కొడుకును విద్యా భ్యాసంకోసం నాప్లస్‌కు పంపాడు. అక్కడ ఆగస్టియన్ మొనస్ట్రీ (సన్యాసుల ఆశ్రమం)లో ఉంటూ బ్రూనో ప్రైవేటుగా విద్యనభ్యసించేవాడు. అక్కడికి దగ్గరలో ఉన్న స్టేడియంలో అప్పుడప్పుడు సాగే ఉపన్యాస కార్యక్రమాలకు వెళుతుండేవాడు. మొనస్ట్రీలో ఈయనకు గియార్డనో క్రిస్పో అనే ట్యూటర్ మెటాఫిజిక్స్ బోధిస్తుండేవాడు. ఆ ట్యూటర్ ప్రభావంలో బ్రూనో ఎంతగా పడిపోయాడంటే, తన పేరులోని 'ఫిలిప్పో'ను వదిలేసి 'గియార్డనో' పేరు తగిలించుకున్నాడు. అక్కడ పదిహేడో యేట మొనస్ట్రీలో డొమినికన్ ఆర్డర్‌లో ప్రవేశించాడు. అంటే ప్రభు విశ్వాసకుల్లో ఒకడిగా గుర్తింపు వచ్చిందన్నమాట! శిక్షణ పూర్తి చేసుకుని 1572 నాటికి అంటే తన ఇరవై నాలుగవ యేట మత బోధకుడి (ప్రీస్ట్)గా అయ్యాడు. అప్పటికే అతని అమోఘమైన జ్ఞాపకశక్తి, గణితం మీద పట్టు అందరూ గుర్తించసాగారు. ఓసారి రోమ్ నగరానికి వెళ్లి ఏదో పోప్ పయస్, అలాగే కార్డినల్ రిబిబాల ముందు తన ప్రజ్ఞాపాటవాల్ని ప్రదర్శించి వచ్చాడు. "ఆన్ ద ఆర్క్ ఆఫ్ నోహ్" అనే తన సూత్రీకరణల్ని మత పెద్దలు అంగీకరించారని చెప్పుకున్నాడు. 1576 1592 మధ్య కాలంలో పుస్తకాలు రాస్తూ, కొంత కాలం ఉపన్యాసకుడిగా పని చేస్తూ, దేశ విదేశాల్లో విస్తృతంగా పర్యటించాడు. బ్రూనో ఖగోళ సిద్ధాంత కర్త మాత్రమే కాక, కవి, తత్వవేత్త కూడా కాబట్టి అనేకానేక, విభిన్నమైన రచనలు చేశాడు. వెన్నిస్‌లో ఉన్నప్పుడు 'కాలపు చిహ్నాలు' ప్రచురించాడు. యూనివర్శిటీ ఆఫ్ జెనీవాలో కొంత కాలం, ఫ్రాన్స్‌లోని పారిస్‌లో కొంత కాలం గడిపాడు. ఫ్రాన్స్ లయాన్‌లో ఉన్నప్పుడు డాక్టరేట్ తీసుకున్నాడు. ఆయన ఉపన్యాసాలకు ఆకర్షితులైన విద్యార్థులు ఆయనే తమకు అధ్యాపకుడిగా కావాలన్నారు. పారిస్‌లో ఓ ముప్పయి ఉపన్యాసాలిచ్చాడు. వాటి వల్ల గొప్ప కీర్తి గడించాడు. ఆయన ఉపన్యాసాలన్నీ క్రైస్తవానికి వ్యతిరేకంగా ఉండడం వల్ల, ఆయన వృత్తి రీత్యా మత బోధకుడన్న విషయం మరుగునపడింది. బ్రూనో పేరు ప్రఖ్యాతుల గూర్చి తెలుసుకున్న రాజు మూడవ హెన్రీ ఒకసారి బ్రూనోను పిలిపించుకుని "నీ తెలివితేటలు సహజమైనవా లేక ఏవైనా మంత్రకళల వల్ల అబ్బినవా?" అని ప్రశ్నించాడు. అందుకు బ్రూనో "తనకు మంత్ర కళలేవీ తెలియవని, తనది సహజమైన మేధస్సేనని" విన్నవించుకున్నాడు. అంతేకాదు, "ఆలోచన ఛాయలు" (1582) పేరుతో పుస్తకం రాసి ఆయనకు అంకితమిచ్చాడు. రాజు మూడవ హెన్రీ సంతోషించి వెంటనే ఉపన్యాసకుడిగా నియమించి, మంచి జీతం ఏర్పాటు చేశాడు. వైజ్ఞానికుడు, తత్వవేత్త, కవి అయిన బ్రూనో ఉపన్యాసకుడిగానే కాదు, రచయితగా కూడా ప్రసిద్ధుడయ్యాడు. ఆ కాలంలోనే 'జ్ఞాపక కళ' (1582), 'వృత్త గీతం' (1582) వంటి సాహిత్య గ్రంథాలు ప్రకటించాడు. ముఖ్యంగా అవి అనుభవాలకు, జ్ఞాపకాలకు సంబంధించినవి. అదే సంవత్సరం ప్రకటించిన 'దివిటీ ధారుడు' హాస్యరస ప్రధానమైన తాత్విక గ్రంథం. ఆ మరుసటి సంవత్సరం రాజు మూడవ హెన్రీ సిఫారసుతో బ్రూనో ఇంగ్లాండు చేరాడు. అక్కడ కవులు ఫిలిఫ్ సిడ్నీ, జాన్. డి వంటి వారి స్నేహం లభించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఉపన్యసించే అవకాశమూ లభించింది. అక్కడ ఒక సంవత్సర కాలంలోనే నాలుగు పుస్తకాలు ప్రచురించ గలిగాడు. అంటే ఆయన మేధో సంపద, రచనా కౌశలంఎంత గొప్పదో బేరీజు వేసుకోవచ్చు. "ఇటాలిన్ డైలాగ్స్" "కారణం: సూత్రీకరణల ఐక్యత" "అనంత విశ్వం: ప్రపంచాలు" వంటివన్నీ వెంట వెంట ప్రచురించాడు. అయితే "ద ఏష్ వెన్స్ డే సప్పర్ మాత్రం చాలా వివాదాస్పదమైంది. విషయం కుండబద్దలు కొట్టినట్టు చెప్పడం వల్ల కొందరు మిత్రులే నొచ్చుకుని ఆయనకు దూరమయ్యారు. క్యాథలిక్ కుట్రదారుల కుట్రల్ని క్వీన్ ఎలిజబెత్ సెక్రటరీకి 'హెన్రీ షాగెట్' అనే మారుపేరుతో చేరవేస్తుండేవాడు. అక్టోబర్ 1585 లో లండన్‌లోని ఫ్రెంచ్ రాయబారి కార్యాలయంపై కొందరు దాడి చేశారు. అందులోనే ఉన్న బ్రూనో, ఇక అక్కడ ఉండడం క్షేమకరం కాదని, ఉద్రిక్తమైన రాజకీయ పరిణామాల వల్ల పారిస్‌కు వెళ్లిపోయాడు. తర్వాత జర్మనీకి చేరుకున్నాడు. జర్మనీలో అనుకున్నంతగా మంచి బోధనావకాశాలు రాలేదు గాని, విట్టెన్‌బర్గ్‌లో చిన్న అవకాశం లభించింది. అక్కడ రెండేళ్లు అరిస్టాటిల్ కృషి గురించి బోధించాడు. ప్రాగ్‌లోనూ, ఫ్రాంక్ ఫర్ట్‌లోనూ గడిపాడు. ఆ కాలంలో లాటిన్ పుస్తకాలు వెలువరించాడు. అయితే బ్రూనో నేరుగా లాటిన్‌లో రాయలేదు. ఆయన చెపుతుండగా బిసిలర్ అనే అతను లాటిన్‌లోకి అనువదిస్తూ రాసేవాడు. అలా బ్రూనో ఏ దేశంలోనూ ఉండిపోతే బావుండేది. తిరిగి మళ్లీ ఇటలీకి వెళ్లడం పెద్ద పొరపాటు అయిపోయింది. మతం మత్తులో జోగుతున్న అక్కడ వారికి బ్రూనో అభిప్రాయాలు నచ్చేవి కావు. పాడువాలో కొన్ని నెలల బోధన తర్వాత, వెన్నిస్‌లో హౌస్ ట్యూటర్‌గా చేరాడు. అక్కడ దాని నిర్వాహకుడు బ్రూనో దైవ వ్యతిరేకి అని గ్రహించి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. దైవదూషణ కారణం కింది వారు 22 మే 1592న బ్రూనోను అరెస్టు చేసి, రోమ్‌కు పంపారు. అప్పటి నుండి రోమ్‌లో మత న్యాయస్థాన అధికారుల ఆగడాలు ప్రారంభమయ్యాయి. సహజమైన మేధాశక్తి మంత్ర కళల వల్ల వచ్చిందని అనుమానపడడం.. ఆయన చెప్పే వైజ్ఞానిక అంశాల గూర్చి ఆలోచించకుండా, ఆయనలో సైతాను ప్రవేశించిందని ఆ సైతానే క్రైస్తవ మతానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ వుందని.. భావించడం ఎంతో విచారించవల్సిన విషయం! ఆ విధంగా ఆయనను సజీవంగా దహనం చేయడం మత కిరాతకుల దారుణ చర్య! వైజ్ఞానిక మేధస్సు ముందు మతం తలదించుకోవాల్సిన పరిస్థితి. వందల యేళ్లు గడిచినా ఇప్పటికీ మతాలు అదే మూర?త్వంతో వ్యవహరిస్తున్నాయి. పునరుద్ధరణ ప్రసక్తే లేదు. బ్రూనో వ్యక్తిత్వ ప్రభావం, ఆయన వైజ్ఞానిక సిద్ధాంతాల ప్రభావం కవులు, రచయితలు, కళాకారులపై విపరీతంగా పడింది. ఆయన సమకాలికులు, ఆయన తర్వాతి తరం వారూ ఆయన త్యాగాన్ని, గొప్పదనాన్ని అక్షరబద్ధం చేస్తూ వచ్చారు. బ్రూనో సజీవ దహనాన్ని నిరసిస్తూ 'స్విన్ బర్న్, క్రిస్‌లా మిలోజ్, మాక్ హ్యాగ్ మొదలైన కవులంతా గాఢమైన కవిత్వం రాసి ప్రపంచ పాఠకులకు అందించారు. జేమ్స్ జాయ్, బెర్టెల్డ్ బ్రెట్టీబీ ఎస్.జె. పారిస్‌బీ మెగ్రిస్ వెస్ట్ మొదలైన వారి రచనల్లో బ్రూనో స్ఫూర్తి కనిపిస్తుంది. "కాస్ మోస్, ఎ స్పేస్ టైం ఒడిస్సీ" (2014) అనే టెలివిజన్ సీరియల్‌లో బ్రూనో పాత్ర చిత్రితమై ఉంది. అలాగే సినిమాలు కూడా వచ్చాయి. బ్రూనో ప్రతిపాదించిన ఖగోళ సిద్ధాంతాలు వృథా కాలేదు. ఆయన ఏ సత్యస్థాపన కోసం త్యాగం చేశాడో, ఆ త్యాగాన్ని ప్రపంచ మానవాళి తమ గుండెల్లో భద్రపరుచుకుంది. బ్రూనో మరణం తర్వాత 270 సంవత్సరాలకు ఇటలీలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. క్రైస్తవ మతాధికారుల పెత్తనం చాలా వరకు అంతరించింది. కొత్త ఇటలీ రాజ్యం ఏర్పడింది. బ్రూనో ఎక్కడ సజీవంగా దహనం చేయబడ్డాడో అక్కడే కాంపో డి ఫియోరి కూడలిలో 1889 లో రోమ్ మున్సిపాలిటీ బ్రూనో నిలువెత్తు విగ్రహం ప్రతిష్టాపించింది. ఆ తర్వాత మళ్లీ 119 సంవత్సరాలకు అంటే 2008 లో బెర్లిన్‌లోని పాట్స్ డామర్ ప్లాట్స్ స్టేషన్‌లో తలకిందులుగా కాలిపోయిన బ్రూనో విగ్రహం ప్రతిష్టించారు. తరువాత తరం ఖగోళ శాస్త్రవేత్తలు కూడా ఆయనను గౌరవించుకున్నారు. అంతరిక్షంలో చంద్రునికి ఇరవై రెండు కి.మీ దూరంలో ఉన్న ఒక ఖగోళ పదార్థాన్ని (ఇంపాక్ట్ క్రాటర్) కి 'గియార్డనో బ్రూనో' గా నామకరణం చేశారు. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఒక రేడియో ప్రసార కేంద్రానికి ఆయన జ్ఞాపకార్థం కాల్ సిగ్నల్‌కు 2జిబి అనే పేరు పెట్టుకున్నారు. జి.బి అనేవి బ్రూనో పేరుకు సంక్షిప్తం. 1995లో బ్రూనో స్మారక అవార్డు స్థాపించబడింది. 2004 లో ఆయన పేరు మీద ఫౌండేషన్ ఏర్పాటయింది. ముల్లును ముల్లుతోనే తీయాలన్నట్టు, ఒక క్రైస్తవ సన్యాసే క్రైస్తవం మీద ధ్వజమెత్తాడు. మతమౌఢ్యం తనను సజీవంగా అగ్నికి అర్పించబోతోందని తెలిసి కూడా బ్రూనో దాసోహమనలేదు. రాజీపడ లేదు. నిర్భయంగా ఎదుర్కొని అమరుడయ్యాడు. సైన్స్‌తో పాటు సైన్స్ చరిత్ర కూడా తెలుసుకోవడం అవసరం. వ్యక్తిత్వ వికాసానికి అది ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రచారాలతో మహానుభావులవుతున్నవారు ఆత్మవిమర్శ చేసుకోవడం మంచిది.

# అమెరికాను ముంచెత్తిన భారీ వర్షాలు, తుఫాన్లు..

అగ్రరాజ్యం అమెరికాలో ఈ సమయంలో తీవ్ర వాతావరణ మార్పులు కలిగిన భారీ వర్షాలు, తుఫాన్లు రావడంతో అనేక రాష్ట్రాల్లో వరదలు ముంచెత్తాయి. ఈ వరదల కారణంగా అక్కడి వాగులు, వంకలు పొంగిపొర్లడం, భారీగా గాలులు వీచడం, ఇతర ప్రకృతి విపత్తులు చోటుచేసుకోవడంతో ప్రజల ఆస్తులు ధ్వంసమయ్యాయి. వరదల వల్ల అనేక ప్రాంతాల్లో ఆపత్కాల పరిస్థితులు ఏర్పడగా, ముఖ్యంగా కెంటుకీ రాష్ట్రం అత్యధికంగా ప్రభావితమైంది. ఈ వరదల కారణంగా, ఇప్పటి వరకు 9 మంది ప్రాణాలు కోల్పోయారు. అతి తీవ్ర వరదలు, కార్లు నీటిలో చిక్కుకుని మునిగిపోయి అనేక మంది ప్రాణాలను ముంచిపెట్టాయి. వరదలతో కూడిన గాలుల వలన విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దాదాపు 39,000 ఇళ్లలో విద్యుత్ నిలిచిపోయింది, దీంతో ఆ ప్రాంతం లోనివారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పరిస్థితి మరింత దిగజారే అవకాశం ఉందని కెంటుకీ గవర్నర్ ఆండీ బెషీర్ తెలిపారు. కెంటుకీ గవర్నర్ ఆండీ బెషీర్ వరదలపై విచారం వ్యక్తం చేస్తూ, "వరదలు కారణంగా అనేక ప్రాణనష్టం జరిగి దు:ఖిత పరిస్థుతులు ఏర్పడినట్లు వర్ణించారు. ఈ పరిస్థితుల్లో సహాయక చర్యలు వేగంగా చేపట్టాల్సిన అవసరం ఉంది. వందలాది మంది వరదల్లో చిక్కుకున్నారు, వారిని కాపాడడానికి సహాయక బృందాలు అందుబాటులో ఉన్నాయి" అని పేర్కొన్నారు. ఈ సహాయక చర్యలను సమన్వయం చేయడానికి ఫెడరల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీకి అధికారమిచ్చారు. ట్రంప్ ప్రభుత్వం అనుకున్నట్లుగా సహాయక చర్యలను వేగంగా చేపట్టే ప్రయత్నం చేస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా వరదలపై సమీక్ష నిర్వహిస్తున్నారు. ట్రంప్ సర్కార్ సహాయక చర్యలను వేగవంతంగా చేపట్టడానికి, ఫెడరల్ నిధుల ద్వారా సహాయ కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. ఆయన చెప్పారు, "ప్రాణనష్టం జరగకుండా చూస్తూ, సహాయ చర్యలను సమర్థవంతంగా నిర్వహించాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సేవలను అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం" అని పేర్కొన్నారు. ఇక, అధికారుల వద్ద ఉన్న సమాచారం ప్రకారం, ఈ వరదలతో దాదాపు 15 సెంటీమీటర్ల వరికి వర్షం కురవడంతో, వాగులు, వంకలు విస్తరించి పోవడంతో మరిన్ని విపత్తులు చోటుచేసుకోవడం ఖాయమని నేషనల్ వెదర్ సర్వీస్ సీనియర్ ఫోర్కాస్టర్ బాబ్ ఒరావెక్ చెప్పారు.

# ఇండియా ఫోరం కొనసాగాలి

న్యూఢిల్లీ: కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వాన్ని ప్రభుత్వాన్ని గద్దె దింపడానికి తమిళనాడు నుంచి ఢిల్లీ వరకు వివిధ రాజకీయ పార్టీలతో జతకట్టిన 'ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయన్స్ (ఇండియా)' ఫోరం ఇక ముందు కూడా కొనసాగాలని దేశ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఇండియా టుడే సి ఓటర్ సంస్థలు సంయుక్తంగా చేపట్టిన 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో పలు ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. 2024లో ఎన్‌డిఎకు వ్యతిరేకంగా బరిలోకి దిగిన 'ఇండియా' పార్టీలు బిజెపికి ముచ్చెమటలు పట్టించిన సంగతి విదితమే. ఈ ఫోరం ప్రభావంతో బిజెపి సీట్లు తగ్గిపోవడంతో పాటు కేంద్రంలో మనుగడ సాగించాలంటే జెడియు, టిడిపి వంటి భాగస్వామ్యపక్షాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే విషయాన్ని ప్రస్తావించిన ప్రజలు ప్రజా వ్యతిరేక మోడీ సర్కార్ గద్దె దిగాలంటే 'ఇండియా' ఫోరం కొనసాగాల్సిందేనని ఆకాంక్షించారు. భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి, ఎన్‌డిఎను నిలువరించడానికి 'ఇండియా' కలిసి కట్టుగా పనిచేయాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. అయితే లోక్‌సభ ఎన్నికల్లో అనుకున్న ఫలితం రాకపోవడంతో ఆ తరువాత ఇండియా బ్లాక్‌లోని పార్టీలన్నీ ఎవరికి వారే అన్నట్టుగా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. చాలా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో వేర్వేరుగా ఎవరికి వారే అన్నట్లు పోటీ చేయడంతో బిజెపి లాభపడుతూవచ్చింది. దీంతో 'ఇండియా' మనుగడపైనే నీలి నీడలు కమ్ముకున్న నేపథ్యంలో దేశ ప్రజలు దాని మనుగడ చాలా అవసరమని పేర్కొనడం గమనార్హం. ఇండియా టుడే %–% సి ఓటర్ తమ సర్వేలో భాగంగా ఈ ఏడాది జనవరి 2 నుంచి ఫిబ్రవరి 9 వరకు 1,25,123 మంది ఓటర్లను కలిసి అ బి. ్రపా య్ ూ ల ు స్వీకరించారు. సర్వేలో పాల్గొన్న వారిలో 65 శాతం మంది ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి 'ఇండియా'గా కొనసాగాలని సూచించారు. కేవలం 26 శాతం మంది ఆ బ్లాక్ అనవసరమని పేర్కొన్నారు. అలాగే 'ఇండియా' ఫోరానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ నాయకత్వం వహించాలని 24 శాతం మంది కోరారు. ఆ తర్వాత స్థానంలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ 'ఇండియా'కు నాయకత్వం వహిస్తే బావుంటుందని 14 శాతం మంది పేర్కొన్నారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ (9 శాతం), సమాజ్‌వాదీ పార్టీ నేత అఖిలేష్ యాదవ్ (6 శాతం) తదుపరి స్థానాల్లో నిలిచారు.



# జ్ఞానవంతుల గాలి మాటలు

మొదటి పేజీ తరువాయి

సమానమే అయినప్పుడు చట్టాల పరిధిలో ఉన్నోళ్లకు ఒక రకంగా లేనోళ్లకు మరోరకంగా న్యాయం జరగడాన్ని తీవ్రంగా ఖండించారు. సెటిల్మెంట్ల కోసం తెగబడి చస్తున్న అధికారులను చూస్తుంటే సమాజాన్ని సిగ్గుతో తలదించేలా చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటిల్మెంట్ దారుల అధికారుల లిస్టును సిద్ధపరచాలని బహిరంగంగా తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి ఆదేశాలు ఇవ్వడం పట్ల తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న సెటిల్మెంట్ల భూధందా పతాక స్థాయికి చేరిపోయిందన్నారు. నిరుద్యోగులకు కావలసిన, రావలసిన ఉద్యోగాలు ప్రభుత్వం ఇచ్చి తీరాలన్నారు. ఏ ప్రభుత్వ అధికారి ఐన వృత్తి ధర్మానికి ద్రోహం చేసిన వాళ్లను దేశద్రోహులతో సమానంగా పరిగణించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం పనిచేయమని అధికారులకు జీతాలు చెల్లిస్తుంటే అధికారులు రాజకీయాలు ఆడుతున్నారని తీవ్రంగా మందలించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి సానుకూలంగా ఉంటూనే వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారని హెచ్చరించారు. పదవులు దొరికితే ఒకరకంగా దొరకకపోతే మరో రకంగా ప్రవర్తిస్తుండడం ఎవరికి మంచిది కాదన్నారు. అధికార పదవుల్లో అవకాశం లభించకపోవడంతో కొంతమంది జ్ఞానవంతులు వ్యవస్థలపై తీవ్రంగా కక్షపెంచుకొని కసి పెంచుకొని వ్యవస్థ మూలాలను నాశనం చేయడానికి తీవ్రమైన కుట్రలు పన్నుతున్నారన్నారు. సమ సమాజ నిర్మాణంలో జ్ఞానవంతుల పాత్ర కొలవలేనిదిగా ఉండాల్సింది పోయి పరిజ్ఞానవంతులంతా జ్ఞానవంతులమని చెప్పుకుంటూ గాలి మాటలు మాట్లాడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వమంటున్నప్పటికీ జ్ఞానవంతులు మాత్రం ఒక్క మాట మాట్లాడకపోవడం ఎంతటి సిగ్గు కరమన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను రైతు వ్యతిరేక విధానాలను విద్యా వ్యతిరేక విధానాలను, వైద్య, ఉద్యోగ, ఆరోగ్య వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఆయా శాఖలో ఉన్నత అధికారులు క్షేత్రస్థాయిలో పసిగట్టి పరిశీలించి రాష్ట్రాల పరిధిలోని చట్టాలను రక్షించుకునే విధంగా తీవ్రమైన జ్ఞాన కసరత్తులు చేయడం సమాజాన్ని రక్షించుకునే రక్షణ పాత్రధారులుగా విజృంభిస్తున్నారన్నారు. పార్టీలకు అతీతంగా ఆడ బాగాలేని గ్రూపులన్నీ అజ్ఞానాన్ని ప్రదర్శిస్తూ జ్ఞానవంతులు అని చెప్పుకుంటూ సోషల్ మీడియాలో చిల్లర మల్లర మాటలు మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేస్తున్నామని వాళ్లకు వాళ్లే ప్రలోభాలు పడుతున్నారన్నారు. భారతదేశం ఆర్థికపరమైన స్థితిగతులను రక్షించడంలో జ్ఞానవంతుల పాత్ర పెద్దన్న పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఎవరికి వారే యమునా తీరే అనే విధంగా ప్రవర్తిస్తుండడం సమాజ వెనుకబాటుతనానికి కారకులు అవుతారన్నారు. మొదటి సంవత్సర కాలం పాటు పరిపాలనలో ఎన్నో అవమానాలను భరించిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ సంవత్సరంలో నిందలతో మొదలుపెట్టి పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజలకు సేవ చేయాలని ప్రభుత్వం భావిస్తుంటే ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మేలుకు విఘాతం కలిగించే విధంగా కొంతమంది ప్రభుత్వాధికారులు ప్రతిపక్ష నాయకులతో చేతులు కలిపి ప్రజా వ్యతిరేక విధానాలను పాటిస్తుండడం తీవ్రమైన నేరం లాంటిది అన్నారు. ప్రభుత్వ వ్యవస్థలో పని చేస్తూ ప్రజలపై ఇంత కక్షకట్టడాన్ని గతంలో ఎప్పుడు చూసెరగమన్నారు. కొంతమంది మేధావులు, జ్ఞాన సంపన్నులు సమాజాన్ని ప్రభావితం చేసే విధంగా వివిధ టీవీల లైవ్ మాధ్యమాల్లో చర్చ వేదికలో పాల్గొంటూ విలువైన సూచనలు ప్రభుత్వానికి ఇస్తుండగా అజ్ఞానవంతమైన వ్యక్తులు వాటిని చిత్రీకరిస్తూ సోషల్ మీడియాలో చిల్లరగా పోస్ట్ చేయడం జ్ఞానవిగాతం కాదా అంటూ ప్రశ్నించారు. ఎటుకెళ్లి పేద ప్రజలను ఆగం చేసే కుట్రలు ఇటు అధికారులు అటు అజ్ఞానవంతమైన జ్ఞానులు కలిసికట్టుగా కంకణం కట్టుకొని ముందుకు సాగుతుండగా ప్రభుత్వ పరిపాలన ప్రజల్లోనికి చేరువయేదెలాంటూ అడిగారు. ప్రభుత్వం ప్రజల కోసం పనిచేస్తుందా నాయకుల కోసం పనిచేస్తుందా వ్యవస్థల కోసం పనిచేస్తుందా తేల్చుకోలేని స్థితిలో ప్రజలు ఉండడానికి గల కారణం ప్రభుత్వ వ్యవస్థల తీరేనన్నారు. ప్రభుత్వం కూడా నిజాయితీ కలిగిన కేసులలో మినహా కక్ష సాధింపు చర్యలకు పూనుకోవద్దంటూ సూచించారు. అప్పటి అణచివేత తెలంగాణ ప్రజలపై ఎంతటి ప్రభావాన్ని చూపించిందో జ్ఞానవంతులు నేటీ సమాజానికి తెలియజేయాలన్నారు. గాలి మాటలు మాట్లాడుతుండడం జ్ఞానవంతులకే కాకుండా అందరివంతైపోయిందంటూ చురకలు వేశారు. నిజాయితీని పాటిస్తూ సమాజాన్ని అధ్యయనం చేస్తూ పరిపాలనను కొనసాగిస్తున్న అధికారులను, ప్రభుత్వాలను మెచ్చుకోవాలన్నారు. కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరిని అభినందిస్తూ కాసుల కోసం కష్టపడే వ్యక్తులను కిందిస్థాయి నుండి పసిగట్టి శిక్షించాల్సిందే అన్నారు. రాష్ట్రంలో జ్ఞానవంతులైన కలెక్టర్లు ప్రజాసేవను పట్టించుకోవడం లేదంటూ ప్రజల వాదనను సమర్థించారు. గతంలో జైభీమ్ పత్రిక ఆధ్వర్యంలో నేను రాసిన వ్యాసాలు.... వరుసగా..... కలెక్టర్ల ఆస్తుల సంపాదనకు కొదవలేదు.... కలెక్టర్ల కార్యాలయాల్లో కదలని ఫైళ్లు.... దారి తప్పుతున్న అధికారుల పాలన...... అధికార పదవుల్లో అలసత్వం..... ఉన్నతధికారుల సేవల్లో ఉపయోగమేమి..... అక్రమ సంపాదకుల ఆస్తుల లెక్కలెక్కడ. పేదలను ఆదుకొలేని పెద్దమనుషులు.... ప్రభుత్వ సొమ్మును పంచుకుంటున్నారు..... కోకాపేట ఆస్తులను కొల్లగొట్టిన కలెక్టర్ .... మాజీ చీఫ్ సెక్రటరీ భూదంద ....లాంటి శీర్షికలతో జ్ఞానవంతులను ప్రజలకు సేవ చేయాలని, అధికారులు చేస్తున్న సేవలు ప్రజలకు చేరుకోవాలని, దానిద్వారా ప్రజలకు మేలు చేకూర్చబడే విధంగా అధికార జ్ఞానాన్ని ఉపయోగించాలని అనేక శీర్షికలు రాసినప్పటికీ ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నదంటూ తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు మేలు చేయాలంటే సహృదయ భావం చాలా అవసరమని అలాంటిది నేడు ప్రభుత్వ వ్యవస్థలో పనిచేస్తున్న అధికారులకు చాలా తక్కువ ఉందన్నారు. ప్రజలకు సామాన్యులకు చేసే మేలు పట్ల విశ్వాసమైన గర్వం దాగుంటుందన్నారు. రాజకీయ పైరవీల కోసమో భూ వ్యాపారాల సెటిల్మెంటుల కోసమో అస్సలు ప్రయాస పడొద్దన్నారు. ప్రభుత్వ హామీలను ప్రజలకు చేకూర్చడంలో ఎవరి పాత్ర గొప్పదో గుండె మీద చేయి వేసుకొని పరీక్షించుకోవాలన్నారు. జ్ఞానవంతులు గాలి మాటలకు పరిమితం అవుతున్నారా సమసమాజాన్ని మేల్కొల్పుతున్నారా ఆత్మ పరీక్ష చేసుకోవాలన్నారు. పదవి ఉన్నంతకాలం ప్రయోజకులమని పదవి పోయాక సామాన్యులమని భావించకుండా చిరకాలంగా పేరు ఉండే విధంగా ప్రయాస పడడంలో ఉన్న మజా అది వేరన్నారు. మా మట్టుకు మేము సమాజాన్ని ప్రభావితం చేయడంలో ఏ కోశానా వెనుకడుగు వేయడం లేదంటూ ధైర్యంగా చెప్పారు. అవమానాలను, నిందలను, మోసాలను, కుట్రలను, కుతంత్రాలను, ఛేదిస్తూ ప్రయోజకులంగా ఎదగడానికి ఎంతో ప్రయాసపడుతున్నామన్నారు. సేవ చేయాలనే విశ్వాసం గొప్పదైతే మన ఎదుగుదలను ఆపడం ఎవడి అబ్బ సొత్తు కాదన్నారు. జ్ఞానం పరిపూర్ణమైనదై 10 మందికి మేలు చేసే విధంగా ముందుకు సాగాలని విశ్వసిస్తున్నానన్నారు.

సోషల్ "మీడియాలో" చీకటి "దందా" మరో కథనంలో...

## కుటుంబ కలహాలతో నిండుప్రాణం బలి

**భార్య, పిల్లలను చూడటానికి వెళ్తే... నిప్పటించిన అత్తారింటివారు**
**చికిత్స పొందుతూ వ్యక్తి మృతి**

**కొత్తగూడెం,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్):**

కుటుంబ కలహాలు నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. దంపతుల మధ్య కలహాలు రావడంతో భార్య అలిగి పుట్టింటికి వెళ్లింది. తర్వాత భర్త.. అత్తగారింటికి వెళ్లి భార్య పిల్లలను చూద్దామనుకుంటే.. అత్తింటి వారు అతడిని అడ్డుకున్నారు. అంతేనా.. ఇంటి అల్లుడన్న విషయం మరచి అతడిపై అత్తామామ, బామ్మర్దులు ఏకంగా పెట్రోల్ పోసి నిప్పంటించి, ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. ఒళ్లంతా మంటలు రేగడంతో అతడు సమీపంలోని నీటి తొట్టిలో పడిపోయాడు. ఇరుగు పొరుగు గమనించి ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకపోయింది. ఈ దారుణ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం రామచంద్రునిపేటకు చెందిన ఎజ్జు వెంకటేశ్వర్లు, అనురాధ దంపతుల కుమార్తె కావ్య. ఆమెను మూడేండ్ల క్రితం పాల్వంచ మండలం దంతలబోరు గ్రామానికి చెందిన బల్లెం గౌతమ్ (24) ప్రేమ వివాహం చేసుకున్నాడు. గౌతమ్ ఎలక్ట్రిషన్ పనిచేస్తూ సుజాతనగర్‌లో నివాసం కాపురం పెట్టి కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. వారికి ఇద్దరు ఆడ పిల్లలు. అయితే 5 నెలల క్రితం భార్యాభర్తలు గొడవ పడటంతో కావ్య అలిగి పుట్టింటికి వెళ్లింది. ఈ క్రమంలో ఫిబ్రవరి 2న రాత్రి భార్యా పిల్లలను చూసేందుకు గౌతమ్ అత్తింటికి వెళ్లాడు. అయితే అల్లుడు గౌతమ్‌ను అత్త మామ, బామ్మర్దులు ఇంట్లోనికి అనుమతించలేదు. దీంతో వారి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో వారు గౌతమ్‌పై పెట్రోల్ పోసి నిప్పంటించి ఇంట్లోకెళ్లి తలుపులు వేసుకున్నారు. మంటలకు తాళలేక గౌతమ్ కేకలు వేస్తూ పక్కనే ఉన్న నీటితొట్టిలో పడిపోయాడు. తీవ్రంగా గాయపడిన అతడిని అతడిని ఇరుగు పొరుగు ఖమ్మం హాస్పిటల్‌కి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు అక్కడ నుంచి వరంగల్ ఎంజీఎంకి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ గౌతమ్ మృతి చెందాడు. మృతుడి తండ్రి బల్లెం వెంకటేశ్వర్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం నా అదృష్టం : కేటీఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్):**

కారణజన్ముడు కేసీఆర్ కొడుకుగా పుట్టడం తన పూర్వజన్మ సుకృతమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ కేవలం తనకు మాత్రమే కాదు యావత్ తెలంగాణ జాతికి హీరో అని పేర్కొన్నారు. ఉద్యమం కోసం నడుం బిగించిన నాడు మీడియా లేదు, మద్దతు లేద గుర్తుచేశారు. మీడియా, మనీ, మజిల్ పవర్ లేకుండా తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని చెప్పారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ఉద్యమాన్ని నడిపారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ 71వ జన్మదినం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలిలో విపక్ష నేత మధుసూధనా చారి, ఎమ్మెల్యే హరీశ్ రావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి భారీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణను స్వప్నించి సాకారం చేసిన మహోన్నతుడు కేసీఆర్ అని చెప్పారు. రాష్ట్రంలో ఎవరిని కదిపినా మళ్లీ కేసీఆర్ రావాలంటున్నారని వెల్లడించారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో అందరం కలిసి పనిచేద్దామన్నారు. కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ జాతిది వీరోచితమైన చరిత్ర అని మండలిలో విపక్ష నేత మధుసూదనా చారి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఎంతో నష్టపోయిందని చెప్పారు. ఈ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి కేసీఆర్ చలించిపోయారని తెలిపారు. తెలంగాణ ఏర్పాటును అడ్డుకునేందుకు ఎన్నో కుట్రలు జరిగాయని వెల్లడించారు. స్వరాష్ట్ర ఏర్పాటు తర్వాత కేవలం ఏడాదిలో దేశం మొత్తం మనవైపు చూసేలా తయారు చేశారని చెప్పారు. తెలంగాణను ఆకాశమంత ఎత్తుకు తీసుకెళ్లిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. కేసీఆర్ సత్తా ఏంటో చంద్రబాబు, వైస్సార్‌కు తెలుసని వెల్లడించారు.

**కేసీఆర్ అంటే నాలుగుకోట్ల మంది ప్రజల భావోద్వేగం : హరీశ్‌రావు**

కేసీఆర్ అంటే నాలుగు కోట్ల మంది ప్రజల భావోద్వేగమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్‌కు తెలంగాణకు ఉన్న బంధం పేగు బంధమని చెప్పారు. కేసీఆర్ ది తెలంగాణ ప్రజలది తల్లీబిడ్డల బంధమని తెలిపారు. 1969 మలిదశ ఉద్యమ సమయంలో కేసీఆర్ వయసు 15 ఏండ్లని, అప్పుడే జై తెలంగాణ అని నినదించిన నాయకుడని చెప్పారు. వేల గంటల మేధోమథనం తర్వాత కేసీఆర్ తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. తెలంగాణ కోసం అన్ని పదవులు త్యాగం చేసిన నాయకుడని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ లాంటి ఎంతోమంది మేధావులు కేసీఆర్ వెంట నడిచారన్నారు. ఉద్యమ సమయంలో కేసీఆర్ను ఎన్నో రకాలుగా వేధించారని చెప్పారు. తెలంగాణ వచ్చిందంటే కేసీఆర్ మొండి పట్టుదలే కారణమని తెలిపారు.



## ఆర్టీసీ ప్రయాణికులకు మరో గుడ్‌న్యూస్

**తెలంగాణ టు బెంగళూరు వెళ్లే ప్రయాణికులకు 10శాతం రాయితీ**

**హైదరాబాద్,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ ఆర్టీసీ ప్రయాణికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మరోగుడ్‌న్యూస్ చెప్పింది. ఇప్పటికే తెలంగాణలో మహాలక్ష్మీ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా ఆధార్ కార్డ్ ఉన్న ప్రతి మహిళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయం తెలిసిందే. ప్రయాణ ఛార్జీలో ఏకంగా 10 శాతం రాయితీని ప్రకటించింది. అయితే ఇది అన్ని రూట్లలో కాదు. తెలంగాణ నుంచి బెంగళూరుకు ప్రయాణించే వారికి టిక్కెట్ ధరలో పది శాతం రాయితీ కల్పిస్తున్న ప్రకటించింది. బెంగళూరు రూట్‌లో నడిచే అన్ని సర్వీసుల్లోనూ రానుపోనూ ఈ రాయితీ వర్తించనుంది. ఈ రాయితీ వల్ల ఒక్కొక్కరికి రూ.100 నుంచి రూ.160 వరకూ ఆదా అవుతుందని ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఈ రూట్ లో టికెట్ల ముందస్తు రిజర్వేషన్ కోసం వెబ్ సైట్‌ని సంప్రదించాల్సింది సూచించారు. అయితే తెలంగాణ నుంచి చాలా మంది బెంగళూరు సిటీకి వెళ్తుంటారు. వ్యాపార పనులపై, అలాగే ఉద్యోగ రిత్యా అక్కడ పనిచేసే వారు కూడా తరచూ బెంగళూరుకు రాకపోకలు సాగిస్తూ ఉంటారు. ఇలాంటి వారికి ఇప్పుడు టీజీఎస్ ఆర్టీస్ ప్రకటించిన ఈ రాయితీ ఎంతో మేలు కూరుతుంది.

## మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

**హైదరాబాద్,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 70 ఏళ్లు పూర్తి చేసుకొని నేడు 71 వసంతంలోకి అడుగుట్టారు.. కేసీఆర్ పుట్టినరోజు సదర్భంగా పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా.. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు కూడా పెద్ద ఎత్తున కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను నిర్వహిస్తున్నారు. అయితే.. కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఎక్స్‌లో బర్త్‌డే విషెస్ చెబుతూ పోస్ట్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.. సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ఆకాంక్షించారు.. రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతూ ప్రజాసేవలో నిమగ్నం కావాలని రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.

## వీరాంజనేయ స్వామి ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు

**హైదరాబాద్,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్):**

బీఆర్ఎస్ పార్టీ అధినేత పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పలు ప్రాంతాల్లో వేదికలు ఏర్పాటు చేసి కేకులు కట్ చేస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత కూడా తన తండ్రి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోగల వారి నివాసం సమీపంలో ఉన్న వీరాంజనేయ స్వామి ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేశారు. సోమవారం ఉదయం స్థానిక బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆలయానికి వెళ్లిన కవిత.. తన తండ్రి ఆయురారోగ్యం కోసం ప్రత్యేక పూజ నిర్వహించారు.

## బిజెపితో తెలంగాణకు ఒరిగిందేమీ లేదు

**పట్టభద్రులు కాంగ్రెస్‌కే ఓటాయాలి: మంత్రి జూపల్లి**

**నిజామాబాద్,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్):**



బీజేపీ వల్లే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆలస్యమైందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బిజెపి వల్ల తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా ఒక్క సమస్య కూడా తీరడం లేదన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు నిరుద్యోగులను మోసం చేసే పార్టీలని.. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. సోమవారం మంత్రి జూపల్లి నిజామాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటమి భయంతోనే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ పోటీ చేయడం లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం కుదిరిందని.. ఇందులో భాగంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని నిలబెట్టలేదని ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన బీసీ కుల గణనను విమర్శించే నైతిక హక్కు బీజేపీ, బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. తెలంగాణకు బీజేపీ వల్ల ఒరిగింది ఏమీ లేదని.. ఆ పార్టీ కేవలం మతాన్ని రెచ్చ గొట్టి రాజకీయ పబ్బం గడుపుతుందని విమర్శించారు. దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబం గురించిన మాట్లాడే నైతిక హక్కు బీజేపీకి లేదన్నారు.

## ఓ పెళ్లి మంటపంలో అరుదైన దృశ్యం

**దండలు మార్చుకున్నకెసిఆర్ దంపతులు**

**గజ్వేల్,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్):**

గజ్వేల్‌లో అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఓ పెళ్లికి హాజరైన కెసిఆర్ దంపతులకు అక్కడ అనుకోని ఘటన ఎదురయ్యింది. సోమవారం కెసిఆర్ బర్త్‌డే కావడంతో నిర్వాహకులు దండలు తెచ్చి ఇవ్వడంతో కెసిఆర్ దంపతులు పరస్పరం మార్చుకున్నారు. ఇకపోతే కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎర్రవెల్లిలోని తన ఫామ్ హౌస్ కు అభిమానులు, పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డితో పాలు పలువురు కీలక నేతలు కేసీఆర్ ను కలవడానికి వచ్చారు. కేసీఆర్ ను కలిసి బర్త్ డే విషెస్ చెప్పారు. భారీగా తరలివచ్చిన అభిమానులకు కేసీఆర్ ఫామ్ హౌస్ బాల్కనీ నుంచి అభివాదం తెలిపారు. కేసీఆర్ ఇవాళ ఫిబ్రవరి 17న 71వ పుట్టిన రోజు జరుపుకుంటున్న సంగతి తెలిసిందే.. కేసీఆర్ కు సీఎం రేవంత్ రెడ్డి స్పెషల్ గా బర్త్ డే విషెస్ చెప్పారు. నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మంత్రి పొన్నం, ఏపీ డిప్యూటీ సీఎం పవన్, ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి నారా లోకేష్ కేసీఆర్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ లోని తెలంగాణ భవన్ లో కూడా కేసీఆర్ బర్త్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు బీఆర్ఎస్ నేతలు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు పాల్గొన్నారు. హరీశ్ రావు, కేటీఆర్, తలసాని పలువురు నేతలు 71 కిలోల కేక్ కట్ చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

# జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిణకు పకడ్బందీ ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**మార్చి 5 నుండి 25 పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మార్చి 5వ తేదీ నుండి జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలెక్టర్ కలసి ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్, వొకేషనల్ ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం జనరల్ 4967, ఒకేషనల్ 848 మొత్తం 5815 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5739, ఒకేషనల్ 767 మంది మొత్తం 6506 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెంటర్లలో మాస్ కాపీయింగ్, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్‌చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ సూచించారు. పరీక్ష కేంద్రాల్లో నిరంతారాయ విద్యుత్తు సరఫరా, బిఎస్ఎన్ఎల్ ఇంటర్నెట్, వైద్య ఫస్ట్ ఎయిడ్ శిబిరం, ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్ సుమన్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, విద్యుత్తు, ఆర్టీసీ, పోలీసు, పోస్టల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంద్రాహిల్స్ నూతన అధ్యక్షుడిగా వెంకట్ నాయక్ ఎన్నిక



**కూకట్ పల్లి ఫిబ్రవరి17 (జై భీమ్ న్యూస్)**

ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఇంద్ర హిల్స్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా వెంకట నాయక్ ఎన్నికయ్యారు. శ్యామ్ రావు విజిల్ గుర్తుతో వెంకట్ నాయక్ పులి గుర్తులతో పోటీలో నిలబడగా ఆదివారం కాలనీ వార్డు కార్యాలయం లో ఉత?ండ భరితంగా జరిగిన ఎన్నికల్లో 445 ఓట్లు పోల్ అవగా చెల్లని 3 ఓట్లు తీసేయగా 147 ఓట్లు విజిల్ గుర్తుకు రాగ 296 ఓట్లు పులి గుర్తుకు రావడంతో వెంకట్ నాయక్ 149 ఓట్ల అధిక్యం తో గెలుపొందారు. అనంతరం అయన మాట్లాడుతూ తనపై నమ్మకం తో కాలనీ ప్రజలు ఎన్నికల్లో ఓట్లు గెలిపించినందుకు, తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. భాద్యతయుతంగా కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## స్కూలు విద్యార్థిని విద్యార్థులకు నేత్ర వైద్యులతో కంటి పరీక్షలు

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు**



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వరంగల్ డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 36368 మంది విద్యార్థినీ విద్యార్థులు ఉండగా అందులో 33,516 మందికి కంటి పరీక్షలు ( 92. 36)% నిర్వహించడం జరిగినది అని తెలిపినారు అందులో నుండి 1074 మంది కంటి దృష్టిలోపాలతో బాధపడుతున్న విద్యార్థినీ విద్యార్థులను గుర్తించి వారికి నేటి నుండి ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేట, జనరల్ హాస్పిటల్ నర్సంపేట, రీజినల్ ఐ హాస్పిటల్ వరంగల్ నందు తిరిగి నేత్ర వైద్యులతో పరీక్షలు చేస్తూ ఆన్లైన్ లో స్టేట్ కి పంపించడం జరుగుతున్నదని తెలిపినారు నేడు 43 మందికి రీజనల్ హాస్పిటల్ వరంగల్, 32 మంది జనరల్ హాస్పిటల్ నర్సంపేట, 20 మందికి ఏరియా హాస్పిటల్ వర్ధన్నపేటలో పరీక్షలు చేయడం జరిగినది అని తెలిపారు. ఈ కార్యక్రమం నేటి నుండి మార్చ్ మూడవ తారీకు వరకు పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు తెలిపినారు జిల్లాలో జిల్లా ఇన్వెజేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో ఆర్ బిఎస్ కే వైద్యాధికారులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు పైన పేర్కొన్న సెంటర్లలో కార్యక్రమమును నిర్వహిస్తున్నారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

**హైదరాబాద్,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్):**

ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలో సోమవారం చోటుచేసుకుంది... పోలీసుల వివరాల ప్రకారం... మండలంలోని గొట్టిగార్పల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న బైకును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి జిల్లా దవాఖానకు తరలించారు. మృతులను జహీరాబాద్ మండలం అర్జునాయక్ తాండాకు చెందిన రాథోడ్ శంకర్, పవన్‌గా గుర్తించారు. జహీరాబాద్ నుంచి సిద్ధాపూర్ తాండాలోని తమ బంధువుల ఇంటికి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలి

**సమ్మిళిత విద్య సమన్వయకర్త సుదర్శన్ రెడ్డి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎలాంటి చెడు అలవాట్లకులోను కాకుండా విద్యార్థులు సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని సమ్మిళిత విద్య సమన్వయకర్త సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశాల మేరకు డీఈవో వాసంతి సూచనతో జిల్లా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ లోని ఏకశిలా కాన్సెప్ట్ హైస్కూల్ లో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి పాఠశాల విద్యార్థులతో కూడిన ప్రహరి క్లబ్ ను ఏర్పాటు చేశారు. ప్రహరీ క్లబ్ లో పాఠశాలకు చెందిన 6 నుండి పదో తరగతి వరకు విద్యార్థులతో కూడిన విద్యార్థుల బృందంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ఎవరూ కూడా మత్తు పదార్థాలతో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. మత్తు పదార్థాలతో అనేక దుష్ఫలితాలు కలుగుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాలు విక్రయించిన, సేవించినా ఆ సమాచారాన్ని ప్రహరీ క్లబ్ విద్యార్థులకు, సంబంధిత ఉపాధ్యాయులకు సమాచారం అందించినట్లయితే సంబంధిత గ్రామ పోలీస్ అధికారికి తెలియజేస్తారన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. శారీరక మానసిక వికాసానికి దోహదపడే క్రీడలను బాల్య దశ నుంచే అలవర్చుకుంటే జీవితం ఆనందమయంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత డ్రగ్స్ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఆచార్య రవికుమార్ విద్యార్థులలో ప్రేరణ కల్పించే విధంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్, తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఐసీడీఎస్ అధికారులు, సూపర్ వైజర్లు, పంచాయతీరాజ్ అధికారులతో అంగన్వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏరియాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్, పెయింటింగ్, టాయిలెట్స్, తదితర అభివృద్ధి పనుల పురోగతి గురించి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన పనులను నాణ్యతగా త్వరగా పూర్తి కావాలన్నారు. అభివృద్ధి పనులకు సంబంధించి పనులు పూర్తయినట్లయితే వెంటనే బిల్లులు సమర్పించి వాటికి పేమెంట్ జరిగేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో వై.వి. గణేష్ వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 70 వినతులను ప్రజలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీఓ శ్రీను, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**



కేసీఆర్ 70 పుట్టినరోజు సందర్భంగా ఐనవోలు మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ కట్టింగ్,మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ అభివృద్ధి ప్రదాత తెలంగాణ సాధకుడు ఉద్యమ నేత, తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, రైతు బాంధవుడు. కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థిరస్థాయిగా ఉంటాడని.. గత పది సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సాధించిన కేసీఆర్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని.. ఆ దేవుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ చంద్రావు,ఐనవోలు మండల ఇంచార్జ్ గోపాలరావు, మాజీ జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఉస్మాన్, మాజీ వైస్ ఎంపీపీ మోహన్, మాజీ ఎంపిటిసి రాజు, మాజీ సర్పంచ్ సురేష్ మాజీ,ఉపసర్పంచ్ ఎల్లగౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కుమార్, సొసైటీ డైరెక్టర్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమురయ్య,గ్రామ ప్రధాన కార్యదర్శి అశోక్,బీసీ సెల్ అధ్యక్షులు రఘువంశీగౌడ్,లక్ష్మణ్,రాజు, నాగరాజు, రాజు, యాకూబ్,అశోక్ ,వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

**ఇసుక అక్రమ రవాణా పై నిరంతర పర్యవేక్షణ**
**ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా జై భీమ్ న్యూస్**

ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్ అన్నారు. సోమవారం మహాదేవ్ పూర్ మండలం బొమ్మాపూర్ ఇసుక క్వారీతో పాటు కాటారం మండలం మద్దులపల్లి చెక్ పోస్ట్ ను ఎస్పి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా క్వారీలో గల ఇసుక నిల్వలపై ఆరా తీసి, క్వారీ ఆఫీసులో ఉన్న రికార్డు పుస్తకాలను పరిశీలించినారు. క్వారీలో ఎటువంటి అక్రమాలకు పాల్పడిన, జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం లాంటి ఉల్లంఘనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో అనుమతి లేకుండా ఇసుకను తరలించడం, అక్రమంగా నిల్వ చేయడం వంటి కార్యకలాపాలను నిరోధించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక దాడులు నిర్వహిస్తోందని, ఇప్పటికే అనేక ప్రాంతాల్లో దాడులు చేసి, నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ



తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేసేవారిపై ప్రివెన్షన్ ఆఫ్ డ్యామేజ్ టు పబ్లిక్ ప్రాపర్టీ (పీడీపీపీ) చట్టం, మైన్స్ అండ్ మినరల్స్ చట్టం (మైన్స్ అండ్ మినరల్స్ ఆక్ట్) ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్దేశించిన ప్రాంతంలోనే రాయల్టీ రుసుము చెల్లించి ఇసుక తవ్వకాలు చేపట్టాలని, తెలిపారు. అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చట్ట పరంగాచర్యలు తీసుకుంటామని ఎస్పి కిరణ్ ఖర్గే హెచ్చరించారు.

## నూతన ఎం-ఈ-ఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎర్ర రాజిరెడ్డి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**



హాసన్ పర్తి మండల నూతన విద్యాశాఖ అధికారిగా ఎర్ర రాజు రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. వీరు కథ రెండు సంవత్సరాలుగా మండల నోడల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసంపర్తి మండలంలోని అన్ని పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులకు చేకూరాల్సిన వసతుల కల్పన విద్యాభివృద్ధికి కృషి చేస్తానని, ఉపాధ్యాయుల పనులు సకాలంలో అందుబాటులో ఉంటూ పూర్తి చేస్తానని అన్నారు. అనంతరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ ఎల్ పి కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించాలని విద్యార్థుల ఆధార్ అప్డేషన్ త్వరితగత్న పూర్తి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఇతర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**పేదల పెన్నిధి రైతు బాంధవుడు కేసీఆర్**
**66వ డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హాసన్ పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రతొలి ముఖ్యమంత్రి కేసీఆర్ (కల్వకుంట్ల చంద్రశేఖర్) జన్మదిన వేడుకలు డివిజన్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్ కేక్ కటింగ్ చేసి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తుగా కేసీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క వ్యక్తి మళ్ళీ కెసిఆర్ సీఎం కావాలని బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పేదల పక్షాన నిలవాలని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్క కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని ప్రజల పక్షాన నిలుస్తూ అధికార పార్టీ నియంత్రణ పోకడను ప్రజలకు తెలియజేస్తూ నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వల్లాల యాదగిరి,బోడా యుగేందర్, గిన్నారపు రవీందర్, ఇమ్మడి రాజేందర్, 66వ డివిజన్ యూత్ అధ్యక్షులు వల్లాల శ్రీకాంత్ గౌడ్, కేదాసి రాకేష్ పుల్ల నరేష్, గౌరీశెట్టి కృష్ణమూర్తి, వీసం కరుణాకర్ రెడ్డి, నిద్దులూరి కుమారస్వామి, గరిగే మురళి, పప్పుల కుమారస్వామి, మాటేటి కుమార్, పోతరాజు చిన్నస్వామి, పోతరాజు ప్రభాకర్, ఇమ్మడి ఎల్ల స్వామి, గుండమీది విజయమోహన్ పాపిశెట్టి వినయ్,కనపర్తి రమేష్, ఆరెపల్లి శ్రావణ్, నల్ల కిరణ్, వేల్పుల తిరుపతి, వేల్పుల సాయికుమార్ యాదవ్, శీలం అనిల్ , పెద్దమ్మ సుమంత్ , దాసరి నాగేష్, ఆకులప్రభాకర్ తోట చిన్న సారంగం, తోట కృష్ణమూర్తి, నిశాంత్ ,తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సోనియా కుటుంబం ముమ్మాటికీ హిందువులే

**వారంతా గాంధీ వారసులని ప్రపంచానికి తెలుసు**
**జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్**

**హైదరాబాద్,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్):**

గాంధీ కుటుంబానికి రాహుల్,ప్రియాంకలు వారసులని, వారు పక్కా హిందువులని జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. రాహుల్ కుల, మతాలపై విమర్శలు వస్తున్న వేళ ..వారు పక్కా హిందువులేనని సోమవారం గాంధీభవన్‌లో మీడియా సమక్షంలో స్పష్టం చేశారు. జై బాపు, జై సంవిధాన్ ప్రోగ్రాం కోసం ఇక్కడికి వచ్చానని, సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేశారు.. దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోందని జాతీయ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ అజయ్ సింగ్ యాదవ్ అన్నారు. కులగణన సిటీ స్కాన్ లాంటిదని, 46శాతం బీసీ లకు లోకల్ బాడీ ఎన్నికల్లో అమలు చేస్తోందన్నారు. కులగణన వలన వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇది గేమ్ చేయింజర్ లాంటిదని, దేశంలో అన్ని రాష్టాల్లో కూడా కులగణన చేయాలన్నారు. బీజేపీ రాజ్యాంగం మీద దాడి చేస్తుందన్నారు అజయ్ సింగ్ యాదవ్. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగం మీద దాడి చేస్తుంటే.. రాహుల్ గాంధీ ఒక్కడే ప్రతి పక్ష నేతగా బీజేపీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తుండన్నారు. మోడీ, అమిత్ షా లో ఈడీ,సిబిఐలతో కాంగ్రెస్ నేతపై లతో దాడి చేస్తున్నారని, మహారాష్ట్ర, హరియాన ఎన్నికల్లో కాంగ్రెస్ బాగా పుంజుకుందన్నారు. అంతేకాకుండా.. ఈవీఎంలు వద్దు బ్యాలెట్ పేపర్లు ముద్దు అనేది కాంగ్రెస్ నినాదం.. ఓబీసీ విద్యార్థులు ఎలాంటి స్కాలర్ షిప్ లు,నీట్ లో సీట్లు పొందలేక పోతున్నారు.. కేంద్ర ప్రభుత్వం క్రిమిలేయర్ ను ఎత్తి వేయాలన్నార. కాంగ్రెస్ ముస్లిం పార్టీ కాదని, 2011 లో కులగణన చేశారన్నారు. 2014 లో ఎందుకు పార్లమెంట్ లో బిల్ పెట్టలేదని ఆయన వ్యాఖ్యానించారు. అంతకుముందు ఆయన సిఎం రేవంత్‌ను కలిశారు. ఇదే సందర్భంగా భాజపా నేత, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సవాల్ విసిరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో బిల్లు తెస్తామని.. ఈ బిల్లును 9వ షెడ్యూల్‌లో పెట్టించే దమ్ముందా అని సంజయ్‌ను ప్రశ్నించారు. గాంధీ భవన్‌లో జరిగిన ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. 'బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని మోదీని ఒప్పించే దమ్ముందా.. బండి సంజయ్ దేశవ్యాప్త కులగణనకు మోదీని అడిగే సత్తా ఉందా? దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా భవిష్యత్తు బీసీలదే. భాజపా, భారాసలు బీసీ నేతను సీఎంని చేయగలవా? బీసీ నేతను సీఎం చేసే సత్తా కాంగ్రెస్ పార్టీకే ఉందని అన్నారు.

## ప్రాంగణ నియామకాలు అబినందించిన వీసీ, రిజిస్ట్రార్లు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ విద్యార్థినిలో 105 మందికి ప్రాంగణ నియామకాలు అబినందించిన వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ బి.టెక్ చివరి సంవత్సరం విద్యార్థినిలు 105 మంది కి ప్రాంగణ వివిధ సాఫ్ట్ వేర్ సంస్థలో వచ్చినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. భిక్షాలు ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో ఇన్ఫోసిస్ సంస్థ లో 02, డిజి గీక్స్ లో 03, జెన్ ఫాక్ట్ లో 35, దేల్ఫి టి.వి. ఎస్ లో 18, క్యూ స్పైడర్ లో 33, పెంటగాన్ స్పేస్ లో 10, ఎకో బ్రైన్స్ లో 4లో ఉనట్టు, వీరికి వార్షిక వేతనం కనిష్టంగా 3.2 లక్షల నుంచి 4.5 లక్షలుగా ఉనట్టు, వీరు జూన్ నెల లో రిపోర్ట్ చేయవలసి ఉంటుందని, ఈ మధ్యకాలంలో ఇంటర్న్ షిప్ ఉంటుందని, ఇంటర్న్ షిప్ లో భాగంగా కొంత వేతనం కుడా చెల్లిస్తారని, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరులో పని చేయవలసి ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ భిక్షాలు, ప్లేస్ మెంట్ ఆఫీసర్ బొల్లం కిరణ్ ను అబినందించారు. కళాశాల ప్రతి సంవత్సరం 200 మంది ప్రాంగణ నియామకాలు పొందటం అబినందనియం అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సహాయ రిజిస్ట్రార్ ఆర్.వెంకటేశ్వర్లు, పర్యవేక్షకుడు బానోత్ వీరయ్య పాల్గొన్నారు.

## నీ వారసత్వానికి అర్హులుగా ఉంటానికి ప్రతిక్షణం కృషి చేస్తా

**మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్**

**హైదరాబాద్,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్):**

మీ వారసత్వానికి అర్హులుగా ఉంటానికి ప్రతీ క్షణం కృషిచేస్తానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ మాజీ సీఎం కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా ట్వీటర్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 'ప్రతి తండ్రీ తమ పిల్లల హీరో అని అంటారు. నా తండ్రి నా ఒక్కడికే కాదు.. తెలంగాణ హీరో కావడం నా అదృష్టం. కల కనడం.. దాని కోసం హద్దులేని నిబద్ధతతో బయలుదేరారు. విమర్శకులను ఎదుర్కోవడం, అది ఎలా నెరవేరుతుందో వారికి గర్వంగా చూపించారు. తెలంగాణ అనే కలను ప్రేమించారు. వ్యక్తిగత జీవితం గురించి ఆలోచించకుండా తెలంగాణ సాధించారు. మీరు గర్వంగా మీ కొడుకని పిలుచుకునే వ్యక్తి కావడమే నా లక్ష్యమని కేటీఆర్ తెలిపారు.

### కేసీఆర్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదినోత్సవ శుభాకాంక్షలు

**హైదరాబాద్,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ ప్రధాత, స్వరాష్ట్ర విధాత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ అంటే తెలంగాణ ఉద్వేగం, ఉద్రేకం, తెలంగాణ స్వాభిమానం, జై తెలంగాణ యుద్ధ నినాదం, తెలంగాణ సమున్నత అస్తిత్వం అన్నారు. తెలంగాణ ప్రజా ఉద్యమ పటుత్వం, తెలంగాణ ఆవేశాల అగ్నితత్వం, తెలంగాణ అనురాగాల అమృతత్వం, తెలంగాణ ప్రజాగళం, తెలంగాణ ఆత్మగౌరవ రణం, తెలంగాణ నూతన రాష్ట్ర ఆవిష్కరణం, తెలంగాణ రాష్ట్ర అభ్యుదయం, తెలంగాణ జనం గుండెల్లో నిత్య సూర్యోదయం.. కేసీఆర్ అని చెప్పారు. నాకు రాజకీయ చైతన్యాన్ని నేర్పించి, నాలో ప్రజా సేవా సంస్కారాన్ని రంగరించి, నన్ను ఉద్యమ కార్యాచరణలో నడిపించి.. నాలోని నాయకత్వ గుణాన్ని ప్రేరేపించి, నాకు పరిపాలనా సామర్థ్యాన్ని కల్పించి, నన్ను చరితార్థుణ్ణి చేశారని తెలిపారు. మీరు శత వసంతాలు ఆయురారోగ్యాలతో వర్థిల్లాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

## పోలీసులకు లిఖితపూర్వక వివరణ ఇచ్చిన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్):**

ఫామ్‌హౌస్‌కు సంబంధించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో పోలీసులు పేర్కొన్నారు. దీంతో న్యాయవాదితో కలిసి వచ్చిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి మొయినాబాద్ పోలీసులకు సోమవారం లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు. కోడి పందాలు ఆడించిన ఫామ్ హౌస్ తనదేనని 2023 వ్రా రమేష్ కుమార్ రెడ్డికి లీజ్‌కు ఇచ్చినట్లు పోచంపల్లి పేర్కొన్నారు. రమేష్ కుమార్‌తో పాటు మరొకరి కూడా లీజ్‌కు ఇచ్చినట్లు వెల్లడించారు. లీజ్ పత్రాలను కూడా పోలీసులకు అందజేశారు పోచంపల్లి. లీజ్‌కు ఇచ్చిన భూమిని ఏపీకి చెందిన వ్యాపారి భూపతి రాజు శివ కుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ తీసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు. కోడి పందాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని పోలీసులకు ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వివరణ ఇచ్చారు. కాగా.. భూపతిరాజు శివకుమార్ వర్మ అలియాస్ గబ్బర్ సింగ్ అనే వ్యక్తి అదే ఫామ్‌హౌస్‌లో రెండు మూడు సార్లు పెద్దఎత్తున కోడిపందాలు, క్యాసినోలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లో మరోసారి కోడిపందాలు నిర్వహించాడు గబ్బర్ సింగ్. సంక్రాంతి పండగ తర్వాత మిగిలిన కోళ్లను ఫామ్‌హౌస్‌కు తీసుకువచ్చి కోడిపందేలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇందులో చాలామంది బిజినెస్‌మెన్స్, రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కోడిపందాలకు హాజరయ్యారు. దీనిపై పక్కా సమాచారంతో ఎస్వోటీ పోలీసులు ఫామ్‌హౌస్‌పై దాడులు చేశారు. అయితే అప్పటికే పలువురు తప్పించుకోగా.. కొంతమందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కోళ్ల పందాలు నిర్వహిస్తున్న భూపతి రాజు శివకుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ దాడిలో మొత్తం 64 మందిని అరెస్టు చేశారు. పందాలకు వినియోగిస్తున్న రూ.30 లక్షల నగదు, 55 లగ్జరీ కార్లు, పందాల కోసం ఉపయోగించే 86 కోళ్లు, కోడి కత్తులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో 10 మంది తెలంగాణకు చెందిన వారు కాగా.. మిగిలిన వారు అంతా ఏపీ వాసులే. ఈ వ్యవహారంపై మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో గేమింగ్ చట్టం, జంతువులపై క్రూరత్వం నిరోధక చట్టం కింద కేసు నమోదు అయ్యాయి. అయితే ఈ ఫామ్‌హౌస్ యజమానిగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ ఉండటంతో ఆయనకు నోటీసులు నోలీసులు ఇవ్వగా, పోచంపల్లి శ్రీనివాస్ ఈ మేరకు వివరణ ఇచ్చారు.

## ప్రారంభమైన పెద్దగట్టు జాతర

**ఎటుచూసినా జనసంద్రం...**
**మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ రఘువీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు**
**ఈనెల 20 వరకు ట్రాఫిక్ మళ్లింపు : డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి**

**సూర్యాపేట,ఫిబ్రవరి17(జై భీమ్ న్యూస్):**



శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి దేవరపెట్టె చేరుకోవడంతో దురాజ్ పల్లి పెద్దగట్టు జాతర ప్రారంభమైంది. 'ఓ లింగ ఓ లింగా' నామస్మరణతో పెద్దగట్టు మారుమ్రోగుతోంది. గుట్ట చుట్టూ వాహనాలు చేరి.. జాతర భక్త జనసంద్రంగా మారింది. సోమవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి లింగమంతుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. జాతర సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు జిల్లా కలెక్టర్ సెలవులు ప్రకటించారు. గా తెలంగాణలో సమ్మక్క సారలమ్మ జాతర తరువాత రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర ఆదివారం రాత్రి ప్రారంభమైంది. జాతరలో కీలకమైన దేవరపెట్టె (అందెనపు చౌడమ్మ, లింగమంతుల స్వామి ఉత్సవ మూర్తులు)కు ఆనవాయితీ ప్రకారం కేసారం గ్రామంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవరపెట్టెను ఊరేగింపుగా ఆదివారం అర్ధరాత్రికి దురాజ్‌పల్లిలోని పెద్దగట్టుకు చేర్చారు. దీంతో జాతర ప్రారంభమైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. కేసారంలోని మెంతబోయిన వంశస్తులకు చెందిన దేవరగుడిలో దేవరపెట్టెకు నిర్వహించిన ప్రత్యేక పూజల్లో మున్నా, గొర్ల, కులస్తులతోపాటు సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీషరెడ్డి, తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేషరెడ్డి, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఇక, పెద్దగట్టు జాతర నేపథ్యంలో హైదరాబాద్- విజయవాడ మార్గంలో ట్రాఫిక్ మళ్లింపు చేస్తున్నామని కోదాడ డీఎస్పీ ఎం. శ్రీధర్‌రెడ్డి తెలిపారు. విజయవాడ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు కోదాడ సమీపంలోని బాలాజీనగర్ ఫ్లైఓవర్ వద్ద ట్రాఫిక్‌ను మళ్లించి, హుజుర్‌నగర్, మిర్యాలగూడ, నల్లగొండ, నార్కెట్‌పల్లి మీదుగా హైదరాబాద్‌కు పంపుతారు. హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్లే వాహనాలను కూడా అదే మార్గంలో కోదాడ వద్ద జాతీయ రహదారితో కలవనున్నాయి. ఈ నెల

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# బంగారం నిల్వల్లోనూ ఆ దేశానిదే పైచేయి..

### భారత్ స్థానం ఎంతంటే..



భారతీయులకు బంగారానికి విడదీయలేని బంధం ఉంది. ప్రపంచంలో భారతీయులు వినియోగించినంత బంగారాన్ని మరే దేశస్థులూ వాడరేమో. పుట్టిన పిల్లల దగ్గరినుంచి.. పెళ్లీడుకొచ్చిన ఆడపిల్ల వరకు బంగారం లేనిదే ఏ ఒక్క శుభకార్యాన్ని చేయరు. బంగారాన్ని సాక్షాత్తూ లక్ష్మీ దేవితో పోలుస్తారు. ఏటా టన్నుల కొద్దీ భారత్ కు బంగారం దిగుమతి అవుతుంటుంది. దేశం ఆర్థికంగా కుదేలైనా, మరేదైనా పెను సవాలు ఎదుర్కోవలసి వచ్చినా ఈ బంగారం నిల్వలే కాపాడతాయని ప్రభుత్వాలు కూడా నమ్ముతాయి. అందుకే భారత్ ఇటీవల ఏకంగా 100 టన్నుల బంగారాన్నిఇండియాకు తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. బంగారాన్ని పెట్టుబడిగా పెట్టి లాభాలు గడించేవారు కొందరైతే.. దీనిని ప్రెస్టేజ్ ఇష్యూగా భావించేవారు మరికొందరు. బంగారం ధరలు రూ. 80 వేలు దాటేసినా కొనుగోళ్లు మాత్రం ఆగడం లేదు. అంతలా మన దేశంలో గోల్డ్ కి డిమాండ్ ఉంది. కానీ, షాకింగ్ విషయం ఏమిటంటే బంగారం నిల్వలు అధికంగా ఉన్న దేశాల్లో భారత్ 7వ స్థానంలో ఉంది. గోల్డ నిల్వల్లో కూడా అగ్రరాజ్యమే టాప్ లో నిలిచింది. 2024, సెప్టెంబర్ నాటికి అమెరికా వద్ద మొత్తం 8,133.5 టన్నుల బంగారం నిల్వ ఉంది. అంతేకాదు ప్రతి ఏటా ఈ నిల్వలను పెంచుకుంటూనే ఉంది. ఇలా పెద్ద మొత్తంలో బంగారం నిల్వ చేసి మరింత తిరుగులేని శక్తిగా అమెరికా రాజ్యం ఎదిగే ప్రయత్నం చేస్తోంది. ఆ తర్వాత రెండో స్థానంలో జర్మనీ ఉంది. ప్రస్తుతం జర్మనీ వద్ద మొత్తంగా 3,351.53 టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. ఇక మూడో స్థానానికి వస్తే ఇటలీ ఉంది. ఇటలీ వద్ద ప్రస్తుత లెక్కల ప్రకారం 2,451.84 టన్నుల బంగారం ఉన్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. ఆ తర్వాత నాలుగో స్థానంలో ఫ్రాన్స్ ఉండగా.. ఆ దేశ రిజర్వ్ బ్యాంక్ వద్ద మొత్తం 2,436.94 టన్నుల బంగారం ఉన్నట్టు గణాంకాలు చెప్తున్నాయి. ఆ తర్వాతి స్థానంలో చైనా.. 2,264.63 టన్నులను స్టోర్ చేసుకుంది. స్విట్జర్లాండ్ 1,039.94.. తైవాన్, చైనా.. 422.69 టన్నులు, పోలాండ్.. 419.70 టన్నులు బంగారాన్ని నిల్వ చేసుకున్నాయి. ఏడో స్థానంలో ఉన్న భారత్ 853.63 టన్నుల బంగారంతో మధ్యస్థంగా ఉంది. చైనాలోని హునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పింగ్జియాంగ్ కౌంటీలో దాదాపు 78 బిలియన్ యూరోలు విలువైన ఒక ముఖ్యమైన బంగారు గనిని గుర్తించారు. ఈ గనిలో సుమారు 1,000 టన్నుల బంగారం ఉంటుందని అంచనా వేస్తున్నారు. నిజంగా ఇక్కడ అంచనాలకు అనుగుణంగా బంగారం లభిస్తే చైనా బంగారు పరిశ్రమతో ప్రపంచ మైనింగ్ రంగం ఓ మైలు రాయిగా మారుతుంది. చైనాలోని వాంగులో బయటపడిన ఈ బంగారు గని ఆ దేశ ఆర్థిక వృద్ధిని పెంచుతుందని అందరూ భావిస్తున్నారు. ఈ స్థాయి నిల్వ సాధ్యమైతే హునాన్ ప్రావిన్స్ ప్రపంచ బంగారు మార్కెట్లో ప్రధాన పాత్రధారిగా ఎదగవచ్చు . ఈ ఆవిష్కరణకు సంబంధించిన ఆర్థిక ప్రయోజనాలు మైనింగ్ కార్యకలాపాలకు మించి విస్తరించి ఉన్నాయి మైనింగ్, శుద్ధి, రవాణా, అనుబంధ పరిశ్రమలలో వేలాది కొత్త ఉద్యోగాల సృష్టి ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# రూ.లక్ష కోట్లు వెనక్కి




భారత స్టాక్ మార్కెట్ నుంచి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పీఐ) పెట్టుబడులు పెద్ద ఎత్తున తరలిపోతున్నాయి. ఈ నెలలో గడిచిన రెండు వారాల్లో ఎఫ్‌పీఐలు నికరంగా రూ.21,272 కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. గత నెలలో ఏకంగా రూ.78,027 కోట్లు తరలిపోయా యి. అంటే, ఈ ఏడాదిలో ఇప్పటివరకు ఎఫ్‌పీఐలు దాదాపు రూ.లక్ష కోట్ల (రూ.99,299 కోట్లు) పెట్టుబడులను తరలించేశారు. అమెరికా సుంకాల వడ్డింపులతో అంతర్జాతీయంగా వాణిజ్య అనిశ్చితి పెరగడమే ఇందుకు ప్రధాన కారణం. మరోవైపు డిసెంబరుతో ముగిసిన త్రైమాసికానికి కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ఫలితాలు నిరాశపరచడం, రూపాయి క్షీణత మార్కెట్ సెంటిమెంట్‌ను మరింత దెబ్బతీసింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక డాలర్ మరింత బలపడింది. ఫారెక్స్ మార్కెట్లో డాలర్ ఇండెక్స్ కాస్త తగ్గుముఖం పడితే ఎఫ్‌పీఐలు మళ్లీ పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వీకే విజయ్ కుమార్ అభిప్రాయపడ్డారు. అయితే బాండ్ మార్కెట్లో మాత్రం ఎఫ్‌పీఐలు తమ పెట్టుబడులను కొనసాగించారు. గత రెండు వారాల్లో దాదాపు రూ.1,500 కోట్లకు పైగా ఇన్వెస్ట్ చేశారు.

# బజాజ్ కన్జ్యూమర్ చేతికి విశాల్ పర్సనల్ కేర్

హైదరాబాద్‌కు చెందిన ఎఫ్‌ఎంసీజీ సంస్థ విశాల్ పర్సనల్ కేర్‌లో 100 శాతం వాటాలను రూ.120 కోట్లకు కొనుగోలు చేస్తున్నట్లు బజాజ్ కన్స్యూమర్ కేర్ ప్రకటించింది. రెండు విడతల్లో ఈ వాటాలను కొనుగోలు చేయనున్నట్లు పేర్కొంది. తొలుత 49 శాతం వాటా, అనంతరం మిగిలిన 51 శాతం వాటాను దక్కించుకోనున్నట్లు తెలిపింది. 1991లో కార్యకలాపాలు ప్రారంభించిన విశాల్ పర్సనల్ కేర్‌కు ఉన్న విస్తృత డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా దక్షిణాది మార్కెట్లో తమ ఉత్పత్తులను మరింత చేరువ చేసే అవకాశం లభించనుందని బజాజ్ కన్స్యూమర్ కేర్ ఎండీ జైదీప్ నంది తెలిపారు. అలాగే, విశాల్ పర్సనల్ కేర్‌కు చెందిన హెయిర్ అండ్ స్కిన్ కేర్ ఉత్పత్తుల బ్రాండ్ 'బంజారాస'ను ఉత్తరాది మార్కెట్‌కు పరిచయం చేయనున్నట్లు ఆయన చెప్పారు. కాగా, బజాజ్ కన్స్యూమర్ కేర్ ఫ్లాగ్‌షిప్ బ్రాండ్‌గా బజాజ్ ఆల్మండ్ డ్రాప్స్ ఉంది. అలాగే ఫేషియల్ కిట్స్, హెర్బల్ పౌడర్స్, అలోవేరా జెల్స్, షాంపూలు, హెయిర్‌కేర్ పౌడర్స్ సహా పలు రకాల ఉత్పత్తులను విక్రయిస్తోంది.

# సంపద కరిగిపోతోంది!

### ఒక్క రోజే అదానీ సంపద 2.73 బిలియన్ డాలర్లు ఆవిరి




న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షాలు, సంకాల నిర్ణయాల కారణంగా ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు విలవిలాడుతున్న సంగతి తెలిసిందే. భారత్ దళాల్ స్ట్రీట్ కూడా వరుసగా 8 సెషన్లూ పాతాళం వైపు పరుగులు తీస్తోంది. కోట్లాది మంది చిన్న మదుపుర్ల సొమ్మును విదేశీ సంస్థాగత మదుపర్లు కొల్లగొట్టకుపోయారు. స్టాక్ మార్కెట్లు వరుస పతనాల ఫలితంగా బిలియనీర్ల నికర ఆస్తుల విలువ సైతం తగ్గిపోయింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ప్రపంచ కుబేరుల జాబితాలో 23వ స్థానానికి పడిపోయారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ల సూచిక ప్రకారం ఆయన నికర ఆస్తుల విలువ ఈ నెల 14న (శుక్రవారం) ఒక్క రోజే 2.73 బిలియన్ డాలర్ల మేర పడిపోయింది. మన కరెన్సీలో చెప్పాలంటే దాని విలువ రూ.23,660,495,500. ఇప్పుడాయన నికర ఆస్తుల విలువ 66.1 బిలియన్ డాలర్లు. ఈ ఏడాది గౌతమ్ అదానీ నికర ఆస్తుల విలువ 12.6 బిలియన్ డాలర్లు తగ్గింది. ఈ నేపథ్యంలో ఇప్పుడాయన ఆసియా సంపన్నుల జాబితాలో మూడో స్థానానికి దిగజారే అవకాశం ఉంది. రిలయన్స్ ఇండిస్ట్రీస్ ఛైర్మన్ ముకేష్ అంబానీ నికర ఆస్తుల విలువ కూడా ఈ ఏడాది 4.55 బిలియన్ డాలర్లు తగ్గింది. ప్రపంచ సంపన్నుల జాబితాలో ఆయన 17వ స్థానంలో ఉన్నారు. ఆయన నికర ఆస్తుల విలువ ప్రస్తుతం 86.1 బిలియన్ డాలర్లు. హెచ్‌సిఎల్‌కు చెందిన శివ్ నాడర్ ఈ సంవత్సరం 4.14 బిలియన్ డాలర్లు కోల్పోయారు. షాపూర్‌జీ మిస్త్రీ 2.18 బిలియన్ డాలర్లు, అజిమ్ ప్రేమ్‌జీ 188 మిలియన్ డాలర్లు, సావిత్రి జిందాల్ 5.20 బిలియన్ డాలర్లు, సన్ ఫార్మాకు చెందిన దిలీప్ సంఘ్వీ 3.40 బిలియన్ డాలర్లు కోల్పోయారు. ప్రపంచంలో నికర ఆస్తుల విలువను భారీగా కోల్పోయిన వారి జాబితాలో ఎలన్ మస్క్ మొదటి స్థానంలో నిలిచారు. ఆదాయ సముపార్జనలో మార్క్ జూకర్‌బర్గ్ ప్రథమ స్థానంలో ఉన్నారు. ప్రపంచంలో అత్యంత సంపన్నుడైన మస్క్ ఈ ఏడాది 34.1 బిలియన్ డాలర్ల నికర విలువను కోల్పోయారు. దీంతో ఇప్పుడాయన ఆస్తుల నికర విలువ 398 బిలియన్ డాలర్లకు తగ్గింది. మరోవైపు ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా వేదికల సీఈఓ మార్క్ జూకర్‌బర్గ్ నికర ఆస్తుల విలువ ఈ సంవత్సరం 52 బిలియన్ డాలర్ల మేర పెరిగింది. ప్రపంచ సంపన్నుల జాబితాలో 259 బిలియన్ డాలర్ల నికర విలువతో ఆయన రెండో స్థానంలో నిలిచారు.

# సరికొత్త రూపంలో కొత్త వ్యాగన్ ఆర్..




దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకి ఇప్పుడు తన కొత్త తరం వ్యాగన్ ఆర్‌పై పని చేస్తోంది. ఇది త్వరలో మార్కెట్లోకి విడుదల కానుంది. ఈ సంవత్సరం ఆటో ఎక్స్‌పో 2025లో ఫ్లెక్స్ ఫ్యూయల్ (ఇథనాల్)తో నడిచే కొత్త వ్యాగన్ ఆర్‌ని మారుతి ఆవిష్కరించింది. మీడియా నివేదికల ప్రకారం.. కంపెనీ ఈసారి హైబ్రిడ్, ఫ్లెక్స్ ఇంధనంతో తదుపరి తరం వ్యాగన్ ఆర్‌ను మార్కెట్లోకి విడుదల చేయనుంది. ఇది కంపెనీ మొట్టమొదటి ఫ్లెక్స్ ఇంధన కారు అని నివేదికలు చెబుతున్నాయి. ఇది మాత్రమే కాదు ఈ కారు ఢిల్లీలోని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫ్యాక్చరర్స్ ఇథనాల్ టెక్నాలజీ ఎగ్జిబిషన్‌లో కూడా ప్రదర్శించారు. మారుతీ ఫ్లెక్స్ ఫ్యూయెల్ వ్యాగన్ ఆర్ దేశంలో స్థానికంగా తయారవుతుంది. ఇది ముడి చమురు దిగుమతులను తగ్గించి, పచ్చని వాతావరణాన్ని పెంపొందిస్తుంది. ఫ్లెక్స్ ఫ్యూయల్ మోడల్ ఏదైనా 20%, 85% ఇథనాల్–పెట్రోల్ ఇంధనంపై నడవనుంది. ఫ్లెక్స్ ఇంధనంతో పాటు కంపెనీ ఈ కారును హైబ్రిడ్ వెర్షన్‌లో కూడా తీసుకురానుంది. అందిన సమాచారం ప్రకారం.. కొత్త వ్యాగన్ ఆర్‌లో కొత్త ఇంజన్ ఇవ్వవచ్చు. దీనితో పాటు హైబ్రిడ్ టెక్నాలజీని కూడా ఇందులోకి తీసుకురావచ్చు. సుజుకి దీనిని హైబ్రిడ్ టెక్నాలజీతో జపాన్‌లో పరిచయం చేయనుంది. ఇందులో 0.66 లీటర్ సామర్థ్యం గల హైబ్రిడ్ ఇంజన్ అందించనున్నారు. దీనితో వజుు ట్రాన్స్‌మిషన్ అందించబడుతుంది. ఇది కాకుండా కొత్త వ్యాగన్ ఆర్ డిజైన్ కూడా అప్‌డేట్ కానుంది. ఈ కారణంగా వ్యాగన్ దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కారు. ఇప్పుడు ఇది చాలా సరసమైనదిగా ఉండబోతోంది. కొత్త వ్యాగన్ ఆర్ భారతదేశంలో ఎప్పుడు లాంచ్ చేయబడుతుందనే దానిపై ఇంకా సమాచారం రాలేదు. అయితే ఈ ఏడాది మార్చి తర్వాత కంపెనీ ఈ వాహనాన్ని విడుదల చేయగలదని తెలుస్తోంది. ఈ సంవత్సరం మారుతి సుజుకి తన మొదటి జుఎని లాంచ్ చేస్తుందని, ఆ తర్వాత ఫ్లెక్స్ ఫ్యూయల్ మోడల్‌ను కూడా లాంచ్ చేయవచ్చని సమాచారం. రాబోయే కాలంలో కంపెనీ బయోగ్యాస్ కార్లపై కూడా దృష్టి సారించనుంది.

# ప్రతిష్టాత్మక 'హిల్ హైవే'ను ప్రారంభించిన కేరళ

తిరువనంతపురం : కేరళలో కొండ ప్రాంతాల్లో ప్రయాణాన్ని ఆహ్లాదకరంగా, సౌలభ్యంగా తీర్చిదిద్దుతూ చేపట్టిన ప్రతిష్టాత్మక హిల్ హైవే ప్రాజెక్టు జీవం పోసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.2895 కోట్ల సొంత నిధులతో చేపట్టిన ఈ రాజమార్గ ప్రాజెక్టులో భాగంగా తొలి దశలో నిర్మించిన 34.76 కిలోమీటర్ల మార్గాన్ని శనివారం నుంచి అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. 1166 కిలోమీటర్ల మేర నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టుకు కేరళ రూ.2,895 కోట్ల తన స్వీయ నిధులు ఖర్చు చేస్తోంది. ఈ ఏడాదిలోపే ప్రాజెక్టులోని ఇతర మార్గాల నిర్మాణం పూర్తి చేస్తామని విజయన్ పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు, పర్యాటకం, వ్యవసాయ రంగాల్లో ఈ ప్రాజెక్టు గేమ్ ఛేంజర్ కానుందని ఆయన చెప్పారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఆయన పోస్టు చేశారు. కాగా ప్రారంభోత్సవ కార్యాక్రమానికి రాష్ట్ర ప్రజా పనుల శాఖ మంత్రి పిఎ మహ్మద్ రియాజ్ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ హిల్ హైవే పూర్తి చేయలేరంటూ అనేక రకాలుగా అవహేళనలు ఎదురైనా.. అకుంఠిత దీక్షతో ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. కొండ ప్రాంతాలను కలుపుతూ ఏ రాష్ట్రానికి కూడా తన సొంత హైవే లేదని, కేరళకే ఈ ఖ్యాతి దక్కుతుందని ఆయన అన్నారు. స్థానిక ఎమ్మెల్యే లింటో జోసెఫ్‌బీ మాజీ ఎమ్మెల్యే జార్జ్ ఎం థామస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ మార్గాన్ని ఉరలుంగల్ లేబర్ కాంట్రాక్టర్స్ కార్పొరేషన్ సొసైటీ నిర్మించడం విశేషం. కొండ ప్రాంతాల్లో నివసించేవారికి అత్యంత సౌలభ్యమైన రహదారి అందుబాటులోకి రావడంతో స్థానిక ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కోజికోడ్‌లోని కొండన్‌చెరి నుంచి కక్కదంపొయిలి వరకు నెల్లిపొయిలి, పుల్లూరంపర, పొన్నన్‌కాయం, పొన్నుక్కల్, కూడరన్హి, కూంబర మీదుగా 34.76 కిలోమీటర్ల మేర నిర్మించిన ఈ తొలి దశ మార్గంలో రెండు వంతెనలు, 84 కల్వర్టులు, 42 కిలోమీటర్ల డ్రైన్లు, బస్సు స్టాఫ్‌లు, ఇంటర్ లాక్డ్ ఫుట్‌పాత్‌లతో పాటు ప్రధాన పట్టణాల్లో వీధి ద్వీపాలు కూడా ఏర్పాటు చేశారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు..



పసిడి పరుగులు ఆగట్లేదు. ఊహించిన దానికంటే వేగంగా పరిగెడుతోంది. ఇటీవల తొలిసారి 89 వేల రూపాయల మార్కు తాకి, ఆల్ టైమ్ హైని టచ్ చేసింది గోల్డ్.. నేను మాత్రం తక్కువ తిన్నానా అన్నట్లు వెండి కూడా పరుగులు తీస్తోంది. వాస్తవానికి గత కొంతకాలం నుంచి బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి.. ధర తగ్గడం పదుల్లో ఉంటే.. పెరగడం మాత్రం వందల్లో ఉంటోంది.. అయితే.. బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండికి ఎల్లప్పుడూ డిమాండే ఉంటుంది. అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాలు, పరిస్థితుల ప్రకారం.. పసిడి, వెండి ధరల్లో ప్రతిరోజూ మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి.. తాజాగా గోల్డ్ రేటు స్వల్పంగా పెరగగా.. సిల్వర్ ధర తగ్గింది. సోమవారం (17 ఫిబ్రవరి 2025) ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.78,890, 24 క్యారెట్ల బంగారం ధర రూ.86,060 గా ఉంది. వెండి కిలో ధర రూ. 100,400 గా ఉంది. 10గ్రాముల బంగారంపై రూ.10 మేర ధర పెరగగా.. వెండి కిలోపై రూ.100 మేర ధర తగ్గింది. కాగా.. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.78,890, 24 క్యారెట్ల ధర రూ.86,060 గా ఉంది. విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.78,890, 24 క్యారెట్ల ధర రూ.86,060 గా ఉంది. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.79,040, 24 క్యారెట్ల ధర రూ.86,210 గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.78,890, 24 క్యారెట్ల ధర రూ.86,060 గా ఉంది. చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.78,890, 24 క్యారెట్లు రూ.86,060 గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.78,890, 24 క్యారెట్ల ధర రూ.86,060 గా ఉంది.

# ఐపీఎల్ 2025 షెడ్యూల్ వచ్చేసింది..

ఐపీఎల్ 2025 షెడ్యూల్‌ను బీసీసీఐ తాజాగా ప్రకటించింది. దీంతో అభిమానుల నిరీక్షణకు తెరపడింది. ఈ టోర్నీ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. టోర్నీ 13 వేదికల్లో జరగనుంది. తొలి మ్యాచ్ కేకేఆర్, ఆర్సీబీ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ కోల్‌కతాలో జరగనుంది. అలాగే రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య రెండో మ్యాచ్ జరగనుంది. టోర్నీలో మొత్తం 74 మ్యాచ్‌లు జరగనున్నాయి. ౙూా 2025లో మార్చి 23న 5 సార్లు విజేతలుగా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. రెండు జట్లకు ఫ్యాన్ ఫాలోయింగ్ విపరీతంగా ఉంది. టోర్నీ ఫైనల్ మ్యాచ్ మే 25న కోల్‌కతాలో జరగనుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ సీజన్ షెడ్యూల్ విడుదలైంది. లీగ్ తొలి మ్యాచ్ మార్చి 22న కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ఈడెన్ గార్డెన్‌లో జరగనుంది. ఈసారి 65 రోజుల్లో మొత్తం 74 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ మే 25న జరగనుంది. ఈసారి మొత్తం 13 వేదికలను ఎంపిక చేసింది. ఐపీఎల్ 2025 షెడ్యూల్‌లోని నాకౌట్ మ్యాచ్ మొదటి క్వాలిఫయర్ మే 20న, ఎలిమినేటర్ మ్యాచ్ మే 21న జరగనుంది. ఇది కాకుండా మే 23న క్వాలిఫయర్ 2 ఆడాల్సి ఉంది. క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లో జరగనున్నాయి. క్వాలిఫయర్ 2, ఫైనల్ కోల్‌కతాలో జరగనున్నాయి. మొత్తం 13 వేదికల్లో 65 రోజుల్లో 74 మ్యాచ్‌లు జరగనున్నాయి. 74 మ్యాచ్‌లలో 70 లీగ్ దశ మ్యాచ్‌లు ఆడనుండగా, 3 ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఉంటాయి, ఆపై ఫైనల్ ఆడనున్నారు. అయితే ఈసారి మొత్తం 12 డబుల్ హెడర్ మ్యాచ్ లు జరగనున్నాయి. అంటే రోజుకు 12 సార్లు 2 మ్యాచ్‌లు జరుగుతాయి.




# టీమిండియా టెస్టు కెప్టెన్‌గా బుమ్రా..?

రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా ప్రస్తుతం పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో బిజీగా ఉంది. రోహిత్ కెప్టెన్సీలో ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో జట్టు 1-3తో ఘోర పరాజయాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. అయితే దీనికి ముందు జట్టు కివీస్ జట్టుపై స్వదేశంలో కూడా ఘోర ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ పేలవమైన ప్రదర్శన తర్వాత దీజజ× రోహిత్‌కు సంబంధించి భవిష్యత్తు కోసం ప్లాన్ చేయడం ప్రారంభించింది. బోర్డు ప్రస్తుతం టెస్టుల్లో అతని కెప్టెన్సీ ఎంపికలను అన్వేషించడంలో బిజీగా ఉంది. ఇక్కడ రోహిత్ స్థానంలో జస్ప్రీత్ బుమ్రా ఎంపిక కానున్నట్లు తెలుస్తోంది. బుమ్రా కెప్టెన్‌గా మారితే వైస్ కెప్టెన్సీ విషయంలో సమస్య తలెత్తుతుంది. ఈ పదవికి పోటీదారులు ఎవరో ఇప్పుడు చూద్దాం. బుమ్రా కెప్టెన్‌గా మారితే పంత్ జట్టుకు వైస్ కెప్టెన్‌గా మారేందుకు గట్టి పోటీదారుగా ఉన్నాడు. ఎందుకంటే అతను టెస్ట్ జట్టులో ఒక ముఖ్యమైన భాగం. టెస్టుల్లో పంత్ తన ప్రదర్శన ఆధారంగా అనేక మ్యాచ్‌లలో జట్టును విజయపథంలో నడిపించాడు. ఏడు దేశాల్లో (దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) సెంచరీలు సాధించిన రికార్డును సొంతం చేసుకున్నాడు. ఇది కాకుండా అతనికి కెప్టెన్సీ అనుభవం కూడా ఉంది. పంత్ టీ20 ఫార్మాట్‌లో భారత జట్టుకు, ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌కు నాయకత్వం వహించాడు.

భారత టెస్టు వైస్ కెప్టెన్‌గా పోటీ పడుతున్న ఆటగాళ్లలో శుభ్‌మన్ గిల్ పేరు కూడా ఉంది. గిల్ ప్రస్తుతం వన్డే జట్టుకు వైస్ కెప్టెన్‌గా కూడా ఉన్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో రోహిత్ తప్పుకుని బుమ్రా కెప్టెన్‌గా మారితే గిల్‌ను వైస్ కెప్టెన్‌గా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. భారత క్రికెట్ జట్టు వైస్ కెప్టెన్ కావడానికి ప్రధాన పోటీదారుల్లో కేఎల్ రాహుల్ ఒకరు. అయితే ప్రస్తుతం అతని కెప్టెన్సీ అనుభవం అంతంత మాత్రమే. రాహుల్ బ్యాటింగ్, నాయకత్వ నైపుణ్యాలను దృష్టిలో ఉంచుకుని రాహుల్ వైస్ కెప్టెన్ బాధ్యతను పొందగలడు. 23 ఏళ్ల స్టైలిష్ బ్యాట్స్‌మెన్ యశస్వి జైస్వాల్ పేలుడు బ్యాటింగ్‌కు పేరుగాంచాడు. అతను గత ఒక సంవత్సరంలో జట్టు కోసం అద్భుతంగా ఆడాడు. అతని ప్రదర్శన, వయస్సును పరిగణనలోకి తీసుకుంటే రాబోయే పది నుండి 15 సంవత్సరాల వరకు అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగే అవకాశం ఉంది. ఈ కారణం చేత జైస్వాల్‌కు వైస్ కెప్టెన్ పదవి ఇవ్వొచ్చు.




# మరోసారి అగర్కార్- గంభీర్ మధ్య వాగ్వాదం..

### ఈ ఆటగాళ్ల కోసమేనా?

ప్రస్తుతం టీమ్ ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమవుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఏ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలి? ఎవరికి అవకాశం ఇవ్వకూడదు అనే విషయంలో ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, భారత జట్టు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మధ్య ఏకాభిప్రాయం కుదరలేదని వార్తలు వస్తున్నాయి. భారత ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో శ్రేయాస్ అయ్యర్, వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్, కెఎల్ రాహుల్‌లను చేర్చుకోవడంపై గంభీర్, అగార్కర్‌లు ఏకాభిప్రాయం వ్యక్తం చేయలేదని, దీనిపై ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగిందని వాదనలు వినిపిస్తున్నాయి. 'టైమ్స్ ఆఫ్ ఇండియా'లోని ఒక నివేదిక ప్రకారం.. అయ్యర్‌ను జట్టులో ఉంచడం, ఖూ రాహుల్- రిషబ్ పంత్ మధ్య వన్డేలకు మొదటి ఎంపిక వికెట్ కీపర్‌పై చర్చ జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. అందులో వికెట్ కీపర్‌గా పంత్ మొదటి ఎంపిక అని ఛాంపియన్స్ ట్రోఫీ జట్టును ప్రకటించినప్పుడు సెలక్షన్ కమిటీ హెడ్ అగార్కర్ పేర్కొన్నాడు. ఇంగ్లండ్ సిరీస్‌లో మూడు వన్డేల్లో ఆడే అవకాశం లభించని ఏకైక ఆటగాడు పంత్ మాత్రమే. భారతదేశం- ఇంగ్లండ్ మధ్య జరిగిన మొదటి ాణ× నుండి అయ్యర్‌ను దూరంగా ఉంచిన విషయం మనకు తెలిసిందే. అయితే చివరి క్షణంలో విరాట్ కోహ్లీ గాయపడటంతో అతను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చబడ్డాడు. ఈ మ్యాచ్‌లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. దీనిపై జట్టు దుబాయ్ వెళ్లే ముందు గంభీర్ మాట్లాడుతూ.. సిరీస్ మొత్తంలో అయ్యర్‌ను బెంచ్‌పై కూర్చోబెట్టి ఉండాల్సింది కాదని చెప్పాడు. వన్డేల్లో యశస్వి జైస్వాల్‌కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నానని, అందుకే అరంగేట్రం చేసే అవకాశం ఇచ్చానని చెప్పాడు. ఇదే సమయంలో అయ్యర్ ఇంగ్లండ్‌పై రెండు అర్ధ సెంచరీలు సాధించాడు. తద్వారా 4వ నంబర్ బ్యాట్స్‌మన్‌గా అతని స్థానాన్ని ధృవీకరించాడు.




# టీమిండియాకు బిగ్ షాక్..




ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తన తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్ కు ముందు టీమ్ ఇండియా కష్టాలు పెరిగే అవకాశం ఉంది. ఆదివారం దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో ప్రాక్టీస్ చేస్తున్న సమయంలో వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ఎడమ మోకాలి గాయానికి గురయ్యాడు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. హార్దిక్ పాండ్యా బ్యాటింగ్ చేస్తున్న ప్రాక్టీస్ సెషన్‌లో రిషబ్ పంత్ నెట్ పక్కన నిలబడి ఉన్నాడు. ఆ తర్వాత కుడిచేతి వాటం బ్యాట్స్‌మెన్ కొట్టిన షాట్ అతని మోకాలికి తగిలింది. దీంతో రిషబ్ పంత్ చాలా బాధ పడ్డాడు. దీంతో పంత్ వెంటనే నేలపై పడుకొబెట్టి వైద్య బృందం చికిత్స అందించింది. మోకాలికి ఐస్ ప్యాక్ వేసినా కూడా వాపు కనిపించింది. ఐస్ పూసిన తర్వాత పంత్ తన కాళ్ళపై నిలబడి కాసేపు కుంటుతూనే ఉన్నాడు. కొన్ని సంవత్సరాల క్రితం జరిగిన ఘోరమైన కారు ప్రమాదంలో అతను మోకాలికి తీవ్రమైన గాయమైన విషయం మనకు తెలిసిందే. ఇది జరిగిన వెంటనే హార్దిక్ పాండ్యా పంత్ వద్దకు వెళ్లి అతను బాగున్నాడా? లేదా అని తెలుసుకుని ఇద్దరూ ఒకరినొకరు కౌగిలించుకున్నారు. ఆ తర్వాత పంత్ ఎడమ మోకాలికి భారీగా బ్యాండేజ్ వేసుకుని అతను దుస్తులు మార్చుకునే గదిలోకి వెళ్లాడు. ఫిబ్రవరి 19వ తేదీ నుంచి పాకిస్థాన్ వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. భారత్ తన మ్యాచ్‌లన్నింటినీ దుబాయ్‌లో ఆడనుంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో టీమిండియా తొలి మ్యాచ్ ఆడాల్సి ఉంది.

# కివీస్‌దే ఛాంపియన్స్ ట్రోఫీ




మరో మూడో రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభంకానుంది. ఇప్పటికే ఈ టోర్నీ కోసం ఆయా వేదికలకు చేరుకొని చెమటోడుస్తున్నాయి. ఈ క్రమంలో న్యూజిలాండ్ మాజీ సారధి టిమ్ సౌథీ కీలక వ్యాఖ్యలు చేశాడు. 'ఫేవరేట్‌గా బిరలోకి దిగుతున్న న్యూజిలాండ్ ఛాంపియన్స్ ట్రోఫీ గెలుస్తుంది' అని అశాభావం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్‌లో ఇటీవల ముగిసిన ముక్కోణపు సిరీస్‌లో న్యూజిలాండ్ రాణించింది. అదే జోరుతో ఛాంపియన్స్ ట్రో ఫీకి సన్నద్ధమవుతోంది. ముక్కోణపు సిరీస్‌లో కివీస్ కొత్త పేసర్లతో బరిలోకి దిగి ఆకట్టుకుంది. అయితే ఇదే ఫామ్‌ను మెగా టోర్నీలోనూ కొనసాగిస్తే తప్పకుండా టైటిల్ గెలిచే అవకాశాలు ఉన్నాయని సౌథీ అభిప్రాయపడ్డాడు. ట్రెంట్ బౌల్ట్, లాకీఫెర్గూసన్ గాయం కారణంగా ఈ మెగాటోర్నికి దూరమ్యారు. ఈ పరిస్థితుల్లో విల్ ఒరూర్‌కె, జాకబ్ డఫీ, నాథన్ స్మిత్, మాట్ హెన్రీ వంటి పేసర్లపై న్యూజిలాండ్ ఆశ లు పెట్టుకుందని సౌథీ తెలిపారు. 'ఇప్పుడు ఈ యువ ఆటగాళ్లపైబాధ్యత ఉంది. ఈ టోర్నమెంట్లలో భాగ ంగా ఉండడం చాలా ముఖ్యం. వారి ప్రదప్రర్శనపై నేను నమ్మకంగా ఉన్నాను అని సౌథీ తెలిపారు. అలా గే.. జట్టులో సీనియర్, జూనియర్ ఆటగాళ్లతో నిండిఉందని వ్యాఖ్యానించారు. న్యూజిలాండ్ ఎప్పుడూ ఐసిసి ఈవెంట్లలో పటిష్టంగా ఉంటుందన్నాడు.


## అది జరగకపోతే.. మేం బతకడం కష్టమే: జెలెన్‌స్కి




కీవ్: కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఎన్నో వేల మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే ఇరు దేశాల మధ్య యుద్ధానికి ముగింపు రావడం లేదు. అయితే తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కి సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా మద్దతు లేకుండా తాము బతకడం కష్టమే అంటూ ఆయన పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, పుతిన్‌ల మధ్య ఫోన్ సంభాషణ జరిగిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. ఈ యుద్ధన్ని ముగించాలని పుతిన్ భావించడం లేదని అన్నారు. విరామ సమయంలోనూ ఆయన యుద్ధానికి మరింత సంసిద్ధమవుతున్నారని పేర్కొన్నారు. అందుకే అమెరికా తమకు మద్దతు ఇవ్వకపోతే.. తాము జీవించే అవకాశం లేదని స్పష్టం చేశారు. అంతేకాక.. రష్యా కారణంగా యూరోపియన్ దేశాలకు కూడా ముప్పు ఉందని.. త్వరలో రష్యా యూరోప్‌పై దాడి చేసే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి యూరప్ దేశాలు ఇప్పటికైనా మేల్కోని తమ సైన్యాన్ని సిద్ధం చేసుకోవాలని ఆయన హితవు పలికారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఆరంభానికి ముందే భారత్‌కు అవమానం

ఐసీసీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ ఈ ఏడాది పాకిస్థాన్ వేదికగా జరుగనుంది. అయితే పాకిస్థాన్‌లో ఈ టోర్నమెంట్ నిర్వహిస్తే.. తాము పాకిస్థాన్‌కు వెళ్లేది లేదని భారత జట్టు తేల్చి చెప్పే సింది. దీంతో భారత్ ఆడే మ్యాచ్‌లు అన్ని దుబాయ్ వేదికగా నిర్వహిస్తామని ఐసీసీ ప్రకటించింది. కాగా, ఈ టోర్నమెంట్‌కి ముందే భారత్‌కు తీవ్ర అవమానం ఎదురైంది. ఛాంపియన్స్ ట్రోఫీకి మరో రెండు రోజులే ఉన్న తరుణంలో కరాచీ స్టేడియంలో వివాదాస్పద ఘటన చోటు చేసుకుంది. ఈ స్టేడియంలో అన్ని దేశాల జాతీయ పతకాలు ప్రదర్శించగా.. అందులో భారత పతాకం మాత్రం లేకుండా పోయింది. ఇందుకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈ స్టేడియం వేదికగా దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, అఫ్ఘానిస్థాన్, పాకిస్థాన్, ఇంగ్లండ్ మ్యాచులు జరుగనున్నాయి. అయితే టోర్నీలో పాల్గొనే అన్ని దేశాల జాతీయ పతాకాలు ప్రదర్శించాల్సిన చోట.. భారత జెండా లేకపోవడం విమర్శలకు దారి తీసింది. అసలు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పిసిబి) ఇలాంటి నిర్ణయం ఎందుకు తీసుకుందో కారణాలు తెలియలేదు. కానీ, ఈ వీడియో చూస్తున్న నెటిజన్లు మాత్రం పిసిబిపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. ఇది క్రీడాస్ఫూర్తికి విరుద్ధమని మండిపడుతున్నారు. కాగా, ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19వ తేదీ నుంచి ప్రారంభం అవుతుండగా.. ఫిబ్రవరి 23న దాయాదులు భారత్, పాక్ మధ్య మ్యాచ్ జరుగనుంది.



# షాహిద్‌తో ఉన్న ఈ చిన్నారి గుర్తుందా..?



సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ సినిమాలతో కంటే సోషల్ మీడియాతోనే ఎక్కుగా అభిమానులను పలకరిస్తూ ఉంటారు. హీరోయిన్స్ ఫోటోలను నెటిజన్స్ సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తెగ షేర్ చేస్తూ ఉంటారు. సందర్భం ఏదైనా సరే ఆ హీరోల ఫోటోలు, లేదా హీరోయిన్స్ ఫోటోలు నెట్టింట దర్శనమిస్తూ ఉంటాయి. తాజా ఓ హీరోయిన్ చైల్డ్ హుడ్ ఫోటో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. పై ఫోటోలో షాహిద్ కపూర్ తో ఉన్న నటి ఎవరో గుర్తుపట్టారా.? ఆమెకు తెలుగులో విపరీతమైన క్రేజ్ ఉంది. అంతే కాదు నార్త్ లోనూ ఈ భామను ఓ రేంజ్ ఫాలోయింగ్ ఉంది. 12 ఏళ్ల వయసులోనే స్టార్ హీరోయిన్ రేంజ్ ను అందుకుంది. ఇంతకూ ఆమె ఎవరో కనిపెట్టరా.? పెద్ద కష్టమేమీ కాదు. పై ఫోటోలో స్కూల్ డ్రస్ లో క్యూట్ గా ఉన్న ఆ చిన్నది. ఇప్పుడు కుర్రాళ్లను కవ్విస్తున్న హాట్ బ్యూటీ. చేసింది తక్కువ సినిమాలే కానీ తన నటనతో మెప్పించింది. అలాగే విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. ఇప్పుడు గ్లామర్ గేట్లు ఎత్తేసి.. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. ఆమె మరెవరో కాదు క్రేజీ భామ అవికా గోర్. చిన్నారి పెళ్లికూతురు సీరియల్ ద్వారా పాపులర్ అయ్యింది ఈ ముద్దగుమ్మ. ఈ సీరియల్ తో తెలుగు, హిందీ భాషల్లో అభిమానులను సొంతం చేసుకుంది. ఆతర్వాత టీనేజ్ లో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది. తెలుగులో ఉయ్యాలా జంపాల సినిమాతో హిట్ అందుకుంది. ఈ సినిమాలో తన క్యూట్ పర్ఫామెన్స్ తో ప్రేక్షకులకు దగ్గరయింది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కానీ ఈ అమ్మడు స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకోలేకపోతుంది.

# చిరు దేవుడులాంటి వారు

బాలీవుడ్ హాట్ బ్యూటీ ఊర్వశి రౌతేలా.. నటసింహం బాలయ్య దర్శకుడు బాబీ కాంబినేషన్‌లో వచ్చిన డాకు మహారాజ్ సినిమాలో 'దబిడి దిబిడి' సాంగ్‌తో మరోసారి తెలుగు ప్రేక్షకులను అలరించింది. అయితే, ఈ బ్యూటీ తాజాగా మెగాస్టార్ చిరంజీవిపై చేసిన కామెంట్స్ ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి. చిరంజీవి గురించి మాట్లాడుతూ ఊర్వశి రౌతేలా పొగడ్తల వర్షం కురిపించింది. చిరు తనకు దేవుడి లాంటి వారని ఆమె అన్నారు. తన తల్లి కాలికి ఫ్రాక్చర్ అయ్యి, నొప్పితో బాధపడుతున్నారని మెగాస్టార్‌కు చెప్పగా, ఆయన వెంటనే వైద్యులతో మాట్లాడి తన తల్లికి మెరుగైన వైద్యం అందేలా చేశారని ఊర్వశి రౌతేలా చెప్పుకొచ్చింది. ఊర్వశి రౌతేలా ఇంకా మాట్లాడుతూ.. మెగాస్టార్ చిరంజీవి అలా చెప్పడం కారణంగానే తన అమ్మకు సర్జరీ బాగా జరిగిందని, ఆమె తన సమస్య నుంచి పూర్తిగా కోలుకుందని, ఇప్పుడు తన తల్లికి ఎలాంటి సమస్య లేదని ఊర్వశి వెల్లడించింది. అలాగే మెగాస్టార్ చిరంజీవికి తమ కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని కామెంట్స్ చేసింది. ప్రస్తుతం ఊర్వశి రౌతేలా చేసిన కామెంట్స్ సోషెల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# దాన్ని దాచిపెట్టా

సాయిపల్లవి.. ఈ పేరుకు రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, దక్షిణ భారతదేశం అంతటా ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. ఆమె అందం, హుందాతనంకి అభిమానులు ఫిదా అయిపోతుంటారు. గ్లామరస్ రోల్స్‌కి దూరంగా ఉంటూనే తన నటనతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు సాయిపల్లవి. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు. అదేంటో కాదు.. ఆమె జాతీయ అవార్డు అందుకోవాలని ఆశపడుతున్నారట. అందుకోసం ఓ వస్తువును కూడా దాచి పెట్టిందట ఈ సుందరి. సాయిపల్లవి నటించిన 'గార్గి' చిత్రానికి జాతీయ అవార్డు వస్తుందని అంతా అనుకున్నారు. కానీ, చివరకు నిరాశే ఎదురైంది. ఓ ఇంటర్వ్యూలో సాయిపల్లవి ఏం చెప్పిందంటే.. తనకి 21 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు వాళ్ల మామ్మ ఓ చీర ఇచ్చిందని.. అది తన పెళ్లిలో కట్టుకోమని చెప్పినట్లు సాయిపల్లవి పేర్కొన్నారు. అయితే ఆ తర్వాత మూడు సంవత్సరాలకే తాను ఇండస్ట్రీకి వచ్చానని.. వచ్చిన తొలినాళ్లలో ఏదో ఒక ప్రతిష్టాత్మక అవార్డు అందుకుంటానని నమ్మకం ఉండేదని.. అప్పట్లో జాతీయ అవార్డు ఎంతో గొప్ప కాబట్టి అదే తనని వరిస్తుందని భావించినట్లు తెలిపారు. ఆ అవార్డు అందుకున్న రోజు తాను ఆ చీర కట్టుకుందామని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.



# లవ్ ఎంటర్‌టైనర్ 'కాలగమనం'

పిపిఆర్ ఫిలిమ్స్ పతాకంపై రాజా బిరుదుల, లావణ్య రామారావు, చినబాబు ప్రధాన పాత్రధారులుగా సుధాకర్ బుర్రి దర్శకత్వంలో తెరకెక్కిన లవ్, యూత్ ఫుల్ ఎంటర్టైనర్ "కాల గమనం'. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఏపీ ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు, హరిహర వీరమల్లు నిర్మాత ఏయం రత్నం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఫిలిం ఛాం బర్ సెక్రటరీ మోహన్ గౌడ్‌తో పాటు చిత్ర యూనిట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత ఏయం రత్నం మాట్లాడుతూ.. 'ఈ సినిమా టైటిల్ కాలగమనం ఇప్పటి పరిస్థితు లు అనుగుణంగా ఉన్నట్టుంది. ఈ సినిమా సక్సెస్ అయ్యి నిర్మాతకు మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను'అని అన్నారు. చిత్ర దర్శక నిర్మాత సుధాకర్ బుర్రి మాట్లా డుతూ 'లెజెండరీ ప్రొడ్యూసర్ ఏయం రత్నం గారు మా పోస్టర్‌ను ఆవిష్కరించడం మా అదృష్టంగా భావిస్తున్నాము. సక్సెస్ ఫుల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన ఆయన చేతులు మీదుగా ఈ పోస్టర్ ఆవిష్కరణ జరగటం మాకు ఎంతో బలాన్ని ఇచ్చింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలన్ని పూర్తయ్యాయి. మార్చి చివరలో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నాం' అని తెలిపారు. హీరో రాజా మాట్లాడుతూ.. 'నేను ఈ చిత్రంలో నటించినందుకు గర్వపడుతున్నాను. ఈ చిత్రం తప్పకుండా నాకు ఓ ల్యాండ్ మార్క్ అవుతుందని ఆశిస్తున్నాను'అని పేర్కొన్నారు.



# సొంత ఇల్లు కట్టుకున్నప్పుడు కూడా ఇంత ఆనందం కలగలేదు..



స్టార్ హీరో సూర్య ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూ బిజీగా ఉన్నాడు. చివరిగా కంగువ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆ ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. దాంతో ఇప్పుడు సూర్య నెక్స్ట్ సినిమా పై అభిమానులు భారీ హైప్ క్రియాట్ అయ్యింది. ప్రస్తుతం దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహిస్తున్న సూర్య 44 లేదా.. రెట్రో చిత్రంలో సూర్య ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ ఇటీవలే పూర్తయింది. ఈ సినిమాను మే 1న కార్మిక దినోత్సవం సందర్భంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆ సినిమా తర్వాత, దర్శకుడు, నటుడు ఆర్.జె. బాలాజీ దర్శకత్వం వహిస్తున్న సూర్య 45వ చిత్రంలో నటిస్తున్నాడు. ఇదిలా ఉండగా, నటుడు సూర్య అగరం ఫౌండేషన్ అనే విద్యా స్వచ్ఛంద సంస్థను నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా నిన్న(ఆదివారం) చెన్నైలో అగరం ఫౌండేషన్ కొత్త కార్యాలయం ప్రారంభోత్సవానికి సూర్య హాజరయ్యారు. విద్య, దాని గొప్పతనం గురించి సూర్య చాలా అద్భుతంగా మాట్లాడారు. సూర్య కామెంట్స్ ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. కొత్త కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి హాజరైన సూర్య మాట్లాడుతూ. "నేను నా సొంత ఇల్లు కట్టుకున్నప్పుడు కూడా ఇంత ఆనందాన్ని ఎప్పుడూ అనుభవించలేదు. కానీ ఈ కొత్త కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరుకావడం నాకు చాలా సంతోషంగా ఉంది. అలాగే, నేను ఈ భవనాన్ని విరాళాల డబ్బుతో నిర్మించలేదు, నా సినిమాల ద్వారా వచ్చిన ఆదాయంతో ఈ కొత్త కార్యాలయాన్ని నిర్మించాను. దాతలు ఇచ్చే డబ్బు పూర్తిగా విద్యకే ఖర్చు అవుతుందని సూర్య అన్నారు.

# ఎన్టీఆర్ పోస్ట్‌పై బ్రహ్మీ ఫన్నీ రిప్లే



హాస్య బ్రహ్మ బ్రహ్మానందం ప్రధాన పాత్రలో నటించిన సినిమా బ్రహ్మ ఆనందం ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. గత శుక్రవారం బ్రహ్మ ఆనందం సినిమా విడుదలై మంచి విజయాన్ని అందుకుంది. మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మ ఆనందం' అనే చిత్రం వచ్చింది. ఈ సినిమాను ప్రేమికుల దినోత్సవం రోజున (ఫిబ్రవరి 14న) విడుదల చేశారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత బ్రహ్మానందం, అతని కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలక్కల్ కీలక పాత్రల్లో కనిపించారు. ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా బ్రహ్మానందం, అలాగే గౌతమ్, వెన్నలకిషోర్ తమ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని చూసిన ప్రేక్షకులు అంటున్నారు. కామెడీ సీన్స్ లోనే కాదు ఎమోషనల్ సన్నివేశాల్లోనూ చక్కగా నటించి మెప్పించారు అని కొనియాడుతున్నారు. ప్రేక్షకులు మాత్రమే కాదు సినీ సెలబ్రెటీలు కూడా ఈ సినిమా పై ప్రశంసలు కురిపిస్తున్నారు. తాజాగా మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ కూడా బ్రహ్మానందం సినిమాను ప్రశంసించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఆయన ఓ పోస్ట్ షేర్ చేశారు. సినిమా గురించి పాజిటివ్ విషయాలు వింటున్నాను.

# తొలితరం నటి కృష్ణ వేణి బ్యాగ్రౌండ్..

నూజివీడు అంటే ముందుగా గుర్తొచ్చేది నోరూరించే తీయని మామిడి పండ్లు.. నూజివీడు మామిడి అంతర్జాతీయ మార్కెట్లో ఎంతో పేరు ప్రఖ్యాతలు పొందింది. నూజివీడు అంటే కేవలం మామిడి పండ్లకే కాదు కళలకు పుట్టినిల్లుగా కూడా చెప్పుకోవచ్చు. నూజివీడులో తయారయ్యే వీణలు ఇప్పటికే ఎంతో గుర్తింపు తెచ్చుకుని ఎన్నో అవార్డులు పొందాయి. ఇంకా నూజివీడు గురించి ప్రధానంగా చెప్పుకోవలసిన విషయాలు అనేకం ఉన్నాయి. తొలి తరం తెలుగు సినిమా నటీనటులు కూడా ఇక్కడి నుంచి వెళ్ళిన వారు ఉన్నారు. అంతేకాకుండా ఎంతో వైభవోపేతంగా ఉండే ఎస్టేట్లు, కోటలు నూజివీడుకు ఎంతో ప్రాధాన్యత తీసుకువచ్చాయి. అయితే ఇప్పుడు మనం ఎందుకు నూజివీడు గురించి చర్చించుకుంటాను అనేగా మీ సందేహం. నూజివీడుకు చెందిన మీర్జాపురం ఎస్టేట్ రాణి తెలుగు సినీ పరిశ్రమ తొలి తరం నటి కృష్ణవేణి (102) వయోబారంతో ఫిబ్రవరి 16న మృతి చెందారు. ఆమె మృతికి నూజివీడుకు చెందిన ప్రముఖులే కాక ఎంతోమంది సంతాపం తెలిపారు. నూజివీడు సంస్థానానికి చెందిన మీర్జాపురం కోటను 1934 సంవత్సరంలో రాజా మేక వెంకట రామ అప్పారావు రామయ్య అనే రాజా వారు కట్టించారు. ఆయన సతీమణి కృష్ణవేణి. ఆమె తెలుగు సినీ పరిశ్రమకు తొలితరం నటి. ఎన్నో సినిమాలలో ఆమె నటించారు.

అయితే ప్రస్తుతం ఆమెకు102 సంవత్సరాల వయసు ఉండడంతో వయోభారంతో మృతి చెందారు. ప్రస్తుతం మీర్జాపురం ఎస్టేట్లో డిగ్రీ కళాశాల కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు. 90 సంవత్సరాలు గల మీర్జాపురం ఎస్టేట్ ఎంతో బలిష్టంగా ఉండి ఇప్పటికీ అందులోని గోడలు ఏమాత్రం చెక్కుచెదరకుండా ఉన్నాయి అంటేనే తెలుస్తుంది దానిని ఎంత దృఢంగా నిర్మించారు అనే విషయం.. గతంలో ఈ ఎస్టేట్లో గురుకుల పాఠశాలను నడిపేవారు. ఆ తరువాత విద్యుత్ కార్యాలయాన్ని కొన్ని సంవత్సరాలు రన్ చేశారు. అలాగే న్యాయస్థానాన్ని కూడా కొన్ని రోజులు పాటు అక్కడ కొనసాగించారు.

